దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

**వార్తాప్రభ**
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS
డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 10 | ది. 7-4-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 10 | Date : 7-4-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |

# జలధారతో ప్రతీ ఎకరానికి నీరు

- నీరు ఉంటే... సంపద ఉన్నట్లే
- జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్
- రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీ వైసీపీ
- యాడికి 'జలధార' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- నీటి భద్రత..సాగునీటి సంఘాల బాధ్యత యాప్ లాంచ్
- అమరావతికి చట్టబద్ధతపై సీమ ప్రజల హర్షం
- తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం







**తాడిపత్రి,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** జలమే సంపద... దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపదను సృష్టించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 'జలధార'తో రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేలా జలహారతి కార్యాచరణ చేపడదామని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా, యాడికిలో 'జలధార..నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత' అనే కార్యక్రమంలో పాల్గొని 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు. అనంతరం నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో రూపొందించిన యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'రాష్ట్ర వ్యాప్తంగా నీటి భద్రత కోసమే పనిచేస్తున్నాం. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని నిల్వ చేయాలి..నిలబడిన నీటిని జలాశయంలో చేసేందుకు ప్రయత్నించాలి. నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం లాంటి అనేక ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లాం. పంట కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాలకు వేశాం. ఎన్టీఆర్ జలసిరి ద్వారా ట్రెంచ్‌లు, నీరు చెట్టు, నీరు–మీరు, నీరు–ప్రగతి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాం. నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల లాంటి భాగస్వాములతో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం. అనంతపురం లాంటి ప్రాంతాల్లో కొన్ని ఏళ్లపాటు నీరే లేదు. నష్ట పోతున్న రైతులను ఆదుకోడానికి ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది కూడా టీడీపీనే. అనంతపురం జిల్లాలో నీటిని సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమం తీసుకువచ్చాం. 90 శాతం మేర సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఇచ్చింది కూడా గతంలో మేమే. మైక్రో ఇరిగేషన్‌పై గతంలో ఇచ్చిన నివేదికే ప్రామాణికంగా మారి దేశంలో అంతా వినియోగించే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు వ్యయం చేస్తూ దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నాం. డ్రిప్ ఇరిగేషన్ వల్లే రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. హార్చికల్చర్‌లో దేశంలో అగ్రస్థానంలో ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**పూర్వోదయతో సీమ అభివృద్ధి..** రాయలసీమ అభివృద్ధికి ఒక ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నామని, కేంద్రం ప్రవేశపెట్టిన పూర్వోదయ పథకం ద్వారా రూ.30 వేల కోట్లు వస్తాయన్నారు. 'పెట్టుబడులు ద్వారా మరో రూ.70 వేల కోట్ల రాబట్టి అభివృద్ధి చేస్తాం. గడిచిన 21 నెలల్లో నీటి భద్రతా పరంగా చాలా మార్పులు వచ్చాయి. చెరువులు పెద్ద ఎత్తున నింపగలిగాం. జల సంరక్షణా చర్యల కారణంగా భూగర్భ జలాలను 1.92 మీటర్ల మేర అదనంగా పెంచగలిగాం. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్లుగా భూగర్భజలాలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే ఇప్పుడు 11 మీటర్లకే భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చాయి. చేపట్టిన భూసంరక్షణ చర్యల కారణంగా 2.2 మీటర్ల మేర జలాలు పెరగటం సంతోషం కలిగిస్తోంది. అన్నమయ్య జిల్లాల్లో దీనిని ఓ ప్రజాఉద్యమంగా చేపట్టి విజయం సాధించారు. ఈ ఉద్యమంలో ప్రజలందరికీ నేను తోడుగా ఉంటాను. జిల్లాలో 5.7 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వచ్చాయి. 20 వేలకుపైగా ఎండిన బోర్లలో నీరు అందుబాటులోకి వచ్చింది. ఒక్క జిల్లాలో రూ.96 కోట్ల మేర విద్యుత్ ఆదా అయ్యింది. భూగర్భజలాలు పెరగటం మూలంగా హరిత ప్రాంతం పెరిగింది. ఇవన్నీ సానుకూలమైన అంశాలు' అని ముఖ్యమంత్రి అన్నారు.

**రబీ, ఖరీఫ్‌కు సమృద్ధిగా నీరు..** వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతున, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా భూగర్భ జలాలు అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. తద్వారా రాష్ట్రంలో నీటి ఎద్దడి లేకుండా చేయవచ్చని అన్నారు. "రిజర్వాయర్లలో నీళ్లు నిండుగా ఉంటే ఎప్పటికప్పుడు మనం వినియోగించుకునే అవకాశం ఉంటుంది. శ్రీశైలం నీటిని వేర్వేరు చోట్ల ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి నీరు తెచ్చుకుంటున్నాం. రాష్ట్రంలోనూ, రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకూ నీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు, పరిశ్రమలకు 28, తాగునీటికి 158 టీఎంసీల నీరు అవసరం అవుతుంది. మొత్తంగా 1300 టీఎంసీల వరకూ నీటి అవసరం ఉంటుంది. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకువచ్చాం. హంద్రీనీవా ద్వారా చిట్టచివరి భూములకు కూడా నీరు తీసుకెళ్లాం. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు తీసుకువచ్చి రబీకి, ఖరీఫ్‌కు ఇచ్చే నీటిని ఆదా చేసి శ్రీశైలం నుంచి రాయలసీమకు తరలించాం. భూమినే జలాశయంగా మార్చుకుని వినియోగించు కోవటం ద్వారా మెరుగైన నీటి నిర్వహణ చేపట్టవచ్చు. రబీ, ఖరీఫ్ పంటలు పూర్తి అయ్యాక కూడా ప్రస్తుతం మన రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వ ఉంది. దేశంలోనే అతితక్కువ వర్షపాతం పడే అనంతపురం జిల్లా కూటమి ప్రభుత్వం చూపిన చొరవ కారణంగా ఎక్కువ పండ్ల తోటలతో సంపన్నమైన ప్రాంతంగా మారిందని అన్నారు. గత పాల కులు విద్యుత్ ఛార్జీలు పెంచారని, రూ.1.24 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని అన్నారు. కూటమి వచ్చాక గత ప్రభుత్వం పెం చిన సుమారుగా రూ.4,400 కోట్ల భారాన్ని కూడా ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. అలాగే తొలిసారి విద్యుత్ ఛార్జీల ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

**పిచ్చి ముదిరి మావిగన్ మాటలు..** గత పాలకులు రాష్ట్ర ప్రజలకు అడ్రస్ లేకుండా చేశారని, ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని సీఎం వ్యాఖ్యానించారు. 'గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికారు.

## రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్న అమరావతి చట్టబద్ధత బిల్లు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఆమోదించి లోక్‌సభ, రాజ్యసభ బిల్లు సోమవారం రాష్ట్రపతి భవన్ కు చేరుకుంది. బిల్లుపై న్యాయ నిపుణులను సంప్రదించాక ఈ రోజే రాష్ట్రపతి ఆమోదముద్ర వేసే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి . రాష్ట్రపతి ఆమోదం అనంతరం అమరావతి బిల్లు చట్టరూపం దాల్చనుంది.రాష్ట్ర విభజన నాటి నుంచి నేటి వరకు ఏపీకి రాజధాని లేకుండా పోయింది. 2014లో ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏపీకి నూతన రాజధాని అమరావతి ఉంటుందని అందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో మూడు రాజధానుల పేరిట గందరగోళం సృష్టించారు. అమరావతి రైతులతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ ఏకమై వ్యతిరేకించాయి . 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి కూటమి సర్కార్ అధికారంలోకి రావడం, కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు కీలక భాగస్వామ్యంగా మారడంతో అమరావతి రాజధానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ వచ్చింది.చివరకు కేంద్రం సూచనలతో అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చట్ట సవరణ బిల్లుకు తీర్మానం చేసి పంపడం, రెండు రోజుల్లోనే లోక్‌సభ, రాజ్యసభ సమావేశాల్లో ప్రవేశ పెట్టి మూజువాణి ఓటుతో ఈ తీర్మానానికి ఆమోదం తెలుపడంతో ఈ బిల్లును రాష్ట్రపతికి పంపారు.

## ప్రతి నీటి బొట్టును కాపాడటమే "జలధార" లక్ష్యం

- నీటి భద్రతపై సాగునీటి సంఘాలు, రైతులతో మంత్రి ఆనం సమాలోచనలు



**నెల్లూరు,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** నెల్లూరు జిల్లా సంగం మండలం గాంధీ జన సంఘం వద్ద గంగమ్మ తల్లికి చీర సారె సమర్పించి రూ.84.75 లక్షలతో కనిగిరి రిజర్వాయర్ మెయిన్ కెనాల్‌లో పూడికతీత పనులను లాంఛనంగా దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు.అనంతరం జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ పై అన్నదాతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గ మెట్ట ప్రాంతాల్లోని చివరి భూమి వరకు సాగునీటిని అందించేందుకు అన్ని చెరువులు కాలువలను జలధారలతో నింపడమే లక్ష్యంగా నీటి భద్రతపై సాగునీటి సంఘాల నిర్వాహకులు రైతులతో మంత్రి ఆనం సమాలోచనలు జరిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పిలుపుతో మంత్రి ఆనం సారథ్యంలో ఆత్మకూరులో ప్రతి నీటిబొట్టును కాపాడే సంకల్పంగమే ఈ "జలధార". సంగంలో చేపట్టిన జలధార కార్యక్రమానికి సాగునీటి సంఘాల అధ్యక్షులు అన్నదాతలు భారీగా పాల్గొన్నారు.మెట్ట ప్రాంతంలో జలసిరులు కురిపించేందుకు నిరంతరం కృషిచేస్తున్న అపరభగీరథుడు మంత్రి ఆనంకు స్థానిక రైతులు జేజేలు పలుకుతూ స్వాగతం చెప్పారు.

## పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ లో గందరగోళం



**మచిలీపట్నం,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** మచిలీపట్నం లేడీ యాంప్థిల్ కళాశాలలో సోమవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పేపర్ వాల్యూయేషన్లో గందరగోళం నెలకొంది. పేపర్ వాల్యూయేషన్లో ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానం, పేపర్ మూల్యాంకనం చేసే సమయంలో ఒక్కసారి మూల్యాంకనం అనంతరం పేపర్లను ట్యాబ్ లో అప్లోడ్ చెయ్యాలి. ఈ విధానంలో ఇంటర్నెట్ అంతరాయం కలగకూడదు.ఈ తరుణంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఇంటర్నెట్ అంతరాయం కలిగింది. పదవ తరగతి స్మార్ట్ వాల్యుయేషన్ కేంద్రాల వద్ద నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. కానీ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. దీంతో పేపర్ల వాల్యూయేషన్లో గందరగోళం నెలకొంది. మరల చాలాసేపటికి విద్యుత్ సరఫరా రావడంతో పేపర్ వాల్యుయేషన్ ప్రక్రియ పునరుద్ధరణ జరిగింది. ట్యాబ్ లో అప్లోడ్ చేసే సమయంలో కొన్ని టెక్నికల్ ఇష్యూస్ రావటంతో, ట్యాబ్లు అక్కడక్కడ మొరాయించాయి.

## నేల ఆరోగ్యం కాపాడితేనే రైతు భవిష్యత్ భద్రం - మంత్రి తుమ్మల

- రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు
- పంట అవశేషాలు తగలపెట్టకుండా రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- సాయిల్ హెల్త్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడం ద్వారానే సుస్థిర వ్యవసాయం సాధ్యమనే లక్ష్యంతో, ఇక్రి శాట్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సంయుక్తంగా రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించాయి అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొ న్నారు. పటాన్‌చెరులోని ఇక్రిశాట్ ప్రధాన కార్యాలయంలో ఏప్రిల్ 6 నుంచి ప్రారంభమైన రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నుండి సుమారు 120 మంది రైతులు సాయిల్ హెల్త్ వాలంటీర్లుగా శిక్షణ పొందుతున్నారు. కార్యక్రమం ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ నేల ఆరోగ్యం కేవలం పంటలకే పరిమితం కాకుండా పర్యావరణం, మానవ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మట్టి ఆరోగ్యాన్ని మెరుగుపరచడాన్ని ప్రతి ఒక్కరూ భాద్యతగా తీసుకొని పూర్తి క్షేత్రస్థాయిలో అమలు చేసే ఉద్యమంగా మారాలని మంత్రి పేర్కొన్నారు. నేల ఆరోగ్యంగా ఉంటేనే పౌష్టికాహారం, పర్యావరణ సమతుల్యత, మానవ శ్రేయస్సు సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్ 2047లో భాగంగా సాగు ఖర్చులను తగ్గిస్తూ రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని, అధిక మోతాదులో వాడే రసాయన ఎరువులపై ఆధారపడ టాన్ని తగ్గించి, సేంద్రియ, శాస్త్రీయ మట్టి నిర్వహణ పద్ధతులను అవలంబించాలని ఆయన పిలుపునిచ్చారు. పిల్లి పెసర, జీలుగ, జనుము, మినుము, పెసర లాంటి లెగ్యూమినస్ పంటలను వేసుకొని నేల సారాన్ని పెంచుకోవల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ రెండు రోజుల శిక్షణలో భాగంగా రైతులకు తరగతి గది బోధనతో పాటు శిక్షణ కూడా అందించబడుతోంది. పొలంలో మట్టి నమూనాలను సేకరించడం నుండి ల్యాబ్‌లో పరీక్షించే విధానం వరకు శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా శిక్షణ ఇవ్వనున్నారు. సాయిల్ హెల్త్ కార్డ్ వివరాల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను సరైన మోతాదులో ఎలా వినియోగించాలో వాలంటీర్లకు నేర్పించానున్నారు. అదనంగా, కంపోస్టింగ్, బయో–ఇన్‌పుట్స్, పంట మార్పిడి వంటి సహజసిద్ధ భూసార పెంపు పద్ధతులపై శాస్త్రవేత్తలు శిక్షణ ఇస్తున్నారు. ఇక్రిశాట్ క్షేత్రాలలో సాగు చేస్తున్న వివిధ పంటలు, ఆధునిక నీటి యాజమాన్య పద్ధతులను వాలంటీర్లకు ప్రత్యక్షంగా చూపిస్తూ, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందిస్తున్నారు. పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు, నూనె గింజల పంటల సాగు విషయంలో ఇక్రిశాట్ ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తోందని, శాస్త్ర విజ్ఞానాన్ని రైతుల దరి చేరవేయడమే లక్ష్యంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 లక్షల మట్టి నమూనాలు సేకరించి, పరీక్షలు నిర్వహించి, 100 శాతం రిపోర్టులు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరంలో 4 లక్షల నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. రైతు శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి గారు పేర్కొన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో మట్టి పరీక్షలు నిర్వహించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగా, ప్రతి గ్రామానికి సాయిల్ హెల్త్ వాలంటీర్లను ఎంపిక చేసి, 30,000 మంది వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి రైతులకు నేల ఆరోగ్యంపై వారికి అవగాహన కల్పించేలా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## నీటి భద్రత, సంరక్షణ అందరి బాధ్యత

- సాగునీటి సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వంశీ 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక
- చెరువుల పునరుద్ధరణ, భూగర్భ జలాలు పెంపే లక్ష్యం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** మానవాళి మనగడకు నీరు ఆధారమని, నీటి భద్రత, సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సాగునీటి సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని, ఆ కార్యక్రమాన్ని సోమవారం వెల్ల గ్రామంలో మంత్రి సుభాష్ ప్రారంభించారు. కోరింగ కెనాల్, వెల్ల లాకులను, గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించి చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నాలుగు దశల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం రామచంద్రపురం రూరల్ మండలం వెల్ల పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడారు. నీటి వనరుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని, చెరువులు, కాలువలు, వాగులు శుభ్రపరిచే కార్యక్రమాల్లో రైతులు, నీటి సంఘాల ప్రతినిధులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ 100 రోజుల ప్రణాళిక ఏప్రిల్ 6 నుంచి జూలై 14 వరకు కొనసాగుతుందన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలో గుర్రపు డెక్క తొలగించేందుకు, కాలువల పూడికలు తీసేందుకు, షెల్టర్ మరమ్మత్తుల కోసం నాలుగు కోట్ల 70 లక్షలతో ప్రతిపాదనలు పంపమని, అవి పరిశీలన దశలో ఉన్నాయని ఈఈ రామకృష్ణ మంత్రి సుభాష్ కు వివరించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెరువులను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని, ప్రస్తుతం పంటలు పాలు పోసుకునే దశలో ఉన్నందున సాగునీటి కొరత లేకుండా చూడాలని కోరారు. రామచంద్రపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈఈ వివి రామకృష్ణ, కాజులూరు ఎంపీడీవో రాంబాబు, ఏఈ సుజాత, ఏఓలు మణిదీప్, అశోక్, డీసీలు నిడదవోలు సుబ్రహ్మణ్యం, దాట్ల విజయ గోపాల రాజు, లకాని కృష్ణ చైతన్య, పేపకాయల నారాయణరావు, యనుముల గోపాలకృష్ణ, రైతులు, నీటి సంఘాల ప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ గా తాసిల్దార్ మస్తాన్




**పెడన,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** మొవ్వ మండలంలోని నాలుగు పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా తాసిల్దార్ కే మస్తాన్ ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఆయనకు గూడపాడు పంచాయితీని కేటాయించారు. అయితే మండల విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్ ను నియమించిన మొవ్వపాలెం వేములమడ గ్రామాలతో పాటు మండల విద్యాశాఖ అధికారి2 శ్రీలక్ష్మికి కేటాయించిన రెండు గ్రామాల్లో పద్దారాయుడు తోటను ఆయనకు కేటాయించడంతో ఆ పంచాయతీల ప్రత్యేక అధికారిగా కూడా తాసిల్దార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పద్దారాయుడు తోట పంచాయతీ కార్యదర్శి పుట్టి నాగ శ్రీనివాసరావు ప్రత్యేక అధికారిని శాలువాతో సత్కరించారు

# దళిత హక్కుల పోరాట యోధుడు బాబు జగజ్జీవన్ రామ్



**విస్సన్నపేట,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** బాబు జగజ్జీవన్ రామ్ (19 0 8-19 86) బీహార్ లోని షాబాద్ జిల్లా చవ్వాలో ఒక నిరుపేద దళిత (చమర్ ) కుటుంబంలో జన్మించారు అని దళిత ఐక్యవేదిక సభ్యులు తెలియజేశారు. ఆయన జయంతి కార్యక్రమంలో భాగంగా ఆయనతో పాటు అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలదండలు వేసి నివాళులు అర్పించారు. తన జీవితంలో అంటరానితనం మరియు సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడి దళిత హక్కుల కోసం కృషి చేసిన భారతీయ స్వాతంత్ర సమరయోధుడుగా విశేష సేవలు అందించా న్నారు. చిన్ననాటి నుండి కుల వివక్షను ఎదుర్కొన్నారని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో మరియు కలకత్తా విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించారని ఆయన రాజకీయ జీవితంలో దళితుల తరపున గళం విప్పుతూ 19 35 సంవత్సరంలో ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ ఏర్పాటులో సహాయపడ్డారని భారత తొలి మంత్రివర్గంలో సభ్యునిగా రక్షణ మంత్రిగా మరియు ఉప ప్రధానిగా సుదీర్ఘకాలం 1936 నుండి 1986 వరకు ఆయన సేవలందించారని అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి గా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానాయకుడుగా గుర్తింపు పొందారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు. టిడిపి,వైసిపి పార్టీ కార్యాలయాలలో ఆయనకు నివాళులు అర్పించారు.

# నీటి భద్రత- నీటి సంఘాల బాధ్యత



**పెడన,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** రామరాజుపాలెం ఛానల్ కొత్త పూడి దగ్గర నీటి భద్రత నీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమం మీద సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యుల కొల్లు రవీంద్ర రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ బందరు నియోజకవర్గ కూటమి నాయకులు డిసి చైర్మన్లు నీటి సంఘాల అధ్యక్షులు వారితో పాటుగా గూడూరు డిసి చైర్మన్ పోతన స్వామి నాయుడు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీగా బొమ్మిడి నారాయణస్వామి



**మచిలీపట్నం,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కృష్ణా జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా బొమ్మిడి నారాయణస్వామిని నియమిస్తూ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు తాతనేని శ్రీరామ్, యిర్రింకి నాగ శ్రీనివాసు నాయుడు చేతుల మీదుగా నారాయణస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న నారాయణస్వామికి ఈ బాధ్యతలు అప్పగించడం సముచితమని తెలిపారు. గతంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, కేడర్‌ను సమన్వయం చేస్తూ పనిచేసిన ఆయన అనుభవం, నాయకత్వ లక్షణాలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ విస్తరణకు, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బీజేపీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడంలో నారాయణస్వామి కీలక పాత్ర పోషిస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతను పార్టీ వైపు ఆకర్షించడం, ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడం, బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేయడం వంటి అంశాల్లో ఆయన ముందుండి పనిచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిడి నారాయణస్వామి మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కృష్ణా జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని, గ్రామ స్థాయిలో పార్టీని ప్రజలకు చేరువ చేసే కార్యక్రమాలను చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగలింగం అయోధ్య రాము, పుప్పాల రాము, గోరంట్ల ప్రసాద్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక వడ్డీల ఆశతో మోసపూరిత పథకాలలో పెట్టుబడులు పెట్టకండి-సీఐ కిషోర్ బాబు

● చెవుటూరు లో ఉపాధి హామీ పథకం కూలీలకు అధిక వడ్డీలు, డిజిటల్ మోసాలపై అవగాహన కల్పించిన సీఐ



**జి.కొండూరు,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** అధిక వడ్డీల ఆశతో మోసపూరిత పథకాలలో పెట్టుబడులు పెట్టొద్దని మైలవరం సీఐ కె.కిషోర్ బాబు అన్నారు.స్థానిక ఎస్ ఐ సతీష్ కుమార్ తో కలిసి సీఐ కిషోర్ బాబు జి కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామ శివారులో ఉపాధి హామీ పథకం పనులకు హాజరైన కూలీలకు అధిక వడ్డీలు, డిజిటల్ మోసాలపై సోమవారం ఉదయం అవగాహన కల్పించారు.అధిక లాభాల పేరుతో ఆకర్షించే వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు పెట్టడం వల్ల అనేక మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. మొదట కొంతకాలం వరకు నమ్మకం కలిగించే దుకు రాబడులు చూపించి, అనంతరం భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు.ఫోన్ కాల్స్ ద్వారా ఎవరైనా బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ వంటి గోప్యమైన సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని సూచించా రు.ప్రజలు తమ కష్టపడి సంపాదించిన డబ్బును పిల్లల విద్య, పెళ్లిళ్ల వంటి ముఖ్యమైన అవసరా ల కోసం వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులను నివారించాలని సూచించారు.పిల్లల సరదా కోసం ఖరీదైన బైకులు కొనివ్వడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో జి.కొండూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ మారెమ్మ అమ్మవారి తిరునాళ్ళు



**విస్సన్నపేట,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ మారెమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవ తిరుణాల కార్యక్రమాలలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ టి శ్రీనివాసరావు, కార్యనిర్వాహణాధికారి వన్నెం రెడ్డి దుర్గాధన ప్రసాద్, పుట్రేల టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, మండల కోశాధికారి జివిఆర్, అక్షర విద్యాసంస్థ అధినేత ధనుంజయ్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం రాత్రి నిర్వహించిన ప్రత్యేక పూజలు అనంతరం సంస్కృత కార్యక్రమాలను వారు వీక్షించారు. సోమవారం ఉదయం పొట్ట బంగారం తెచ్చుట చంద్రా పట్నం, దీవెన బండారు ముగింపు, పంబల సేవ శ్రీ మారెమ్మ అమ్మవారి కథాగానం బియ్యం కొలబట్టుట సాయం సమయంలో పంబల సేవా కార్యక్రమంలను నిర్వహించారు. ఆలయ చైర్మన్ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడవ తేదీ నుండి నేటి సోమవారం వరకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు మాట్లాడుతూ కోరి కొలిచిన వారికి కొంగుబంగారం శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారని సమస్త లోకాలను తమ చల్లని అమృత హస్తాలతో దీవించి సర్వ జగత్తును కాపాడే శ్రీ మారెమ్మ అమ్మవారు సత్యం చూపే తల్లి అని పక్క రాష్ట్రాల నుండి కూడా అమ్మవారి సన్నిధికి వచ్చి వారు మొక్కుకున్న మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు అందుకోవటం అనాదిగా జరుగుతుందన్నారు. అమ్మ సన్నిధికి మనం రావాలనుకుంటే రాలేమని అమ్మ ఆజ్ఞ ఉంటేనే మనము సన్నిధికి రాగలమని ఆయన చెప్పారు.

# మొక్కజొన్నలను మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

-రైతు సంఘం నాయకులు డిమాండ్




**మైలవరం,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** మొక్కజొన్నలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డిలు డిమాండ్ చేశారు.రైతులతో కలిసి స్థానిక ఏఎంసీలో ఆరబోసిన మొక్కజొన్నలను సోమవారం పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో కొనేనాథుడు లేక రైతులు పడిగాపులు పడుతున్నారని అన్నారు.మ-రోవైపు వాతావరణంలో వచ్చిన మార్పులు వల్ల వర్షానికి మొక్కజొన్నలు తడుస్తాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని, చేసేదేమీ లేక అందినకాడికి దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు.ప్రభుత్వం ముద్దు నిద్ర వీడి వెంటనే మద్దతు ధరకు మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతు లతో కలసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు వజ్రాల శ్రీనివాస్ రెడ్డి, రైతులు కొప్పాల నరసింహారావు, వేమిరెడ్డి సుబ్బారెడ్డి, రాధాకృష్ణ, దేరంగుల అంకరాజు, తాతా శ్రీను, అలవాల నాగేశ్వర్ రెడ్డి, లీలా కృష్ణ, మంగాపురం, కొత్తగూడెం, జంగాలపల్లి, వెల్వడం, తోలుకోడు, అనంతవరం, పొందుగల గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# చెన్నూరు గ్రామరక్షిత మంచినీటి పథకం అభివృద్ధి కి 62.10 లక్షల రూపాయల మంజూరు



**పెడన,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం చెన్నూరు గ్రామాభివృద్ధికి 62.10 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం అభివృద్ధికి ఈ నిధులను ఖర్చు చేయవలసి వుంది. రక్షిత మంచినీటి పథకం ఉన్నప్పటికీ సరైన వసతులు లేక గ్రామస్తుల తాగునీటి అవసరాలకు ఇబ్బంది ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ల చొరవతో ఈ నిధులు గ్రామీణ నీటి సరఫరా విభాగం జలజీవన్ పథకంలో భాగంగా బందరు పెడన నియోజకవర్గాలకు 14. 57 కోట్ల రూపాయలు మం జూరయ్యాయి. అత్యవసర పనులకు ఈ నిధులను ఉపయోగించనున్నారు ఈ నిధులతో గ్రామములోని రెండు మంచినీటి పథకం కు కేటాయించిన చెరువులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే మరో చెరువు తవ్వకం పనులను చేపట్టనున్నారు. లక్ష లీటర్లకు సరిపడా కెపాసిటీ కలిగిన సంపును నిర్మించడం తో పాటు ప్రత్యేకంగా నాంది వాటర్ ప్లాంట్ ని కూడా ఏర్పాటు చేయనున్నారు. అలాగే నిర్మాణాలకు పెయింటింగ్ లను కూడా వేయనున్నారు. ఈనెల 10వ తేదీ లోపు టెండర్లను ఖరారు చేసే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తుంది. నిధులు మంజూరుకు సహకరించిన ఎంపీ ఎమ్మెల్యేలకు జిల్లా టిడిపి సంయుక్త కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీరామమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

# భూగర్భ జలాలు పెంచి నీటి భద్రత కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం..

● "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**చల్లపల్లి/అవనిగడ్డ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** భూగర్భ జలాలు పెంచి నీటి భద్రత కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం వక్కలగడ్డలో పంచాయతీ చెరువు వద్ద "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ చెరువు అభివృద్ధి పనులను పూజలు చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వయంగా పలుగుతో మట్టిని తవ్వి చెరువు పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో ఈ నెల 15వ తేదీలోపు పనులను గుర్తించి, 20వ తేదీలోపు అనుమతి పొందాలన్నారు. మంజూరైన పనులన్నీ జులై 9వ తేదీలోపు ఎనభై రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, పంచాయతీ చెరువుల పూడికతీత, ఫీడర్ ఛానల్స్ అభివృద్ధి, చెరువు కట్టలు బలోపేతం చేయటంతో పాటు గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంచేం దుకు చేపట్టాలసిన పనులను గుర్తించి పూర్తి చేయటం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేయాలని, తద్వారా భూగర్భ జలాలు పెంచటం సామాజిక బాధ్యతగా అధికారులు గుర్తించి ప్రభుత్వ సమున్నత ప్రణాళి కను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయరాధిక, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, పీఏసీఎస్ చైర్మన్ మల్లుపెద్ది దుర్గామహేష్, తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి, ఎంపీడీఓ ఏ.ఏ.ఆనందకుమారి, డిప్యూటీ ఎంపీడీఓ బాలాజీ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల డీఈఈలు బీబీఎస్ గణపతి, జే.బాబూ నాయక్, ఏఓ కే.మురళీకృష్ణ, ఏఈలు రామ్ కుమార్, భోగాది జగత్, ఉపాధి పథకం ఏపీఓ ఎస్.రాజ్ కుమార్, ఆర్ఐ కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి గరికపూడి శైలజ, వీఆర్ఓలు ప్రతిమ, కిరణ్ , ప్రశాంత్ ,ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గుడివాడ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక భారతీయ జనతా పార్టీ ఆఫీసులో పట్టణ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు జెండా ఎగరవేసి శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్కె) మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద శక్తివంతమైన రాజకీయ పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారతీయ జనతా పార్టీ అని తెలియజేశారు. 1980లో ప్రారంభమైన బీజేపీ ఈ రోజు ఒక మహావృక్షంగా మారిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. గ్రామ స్థాయి కార్యకర్త నుంచి దేశ ప్రధానిగా ఎదగగల అవకాశాన్ని ఇచ్చిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది మన భారతీయ జనతా పార్టీ అని తెలియజేశారు. సేవ, సమర్పణ, శ్రమ అనే మూడు సూత్రాలతో దేశాన్ని అభివృద్ధి మార్గం వైపు నడిపిస్తున్న పార్టీ గా అత్యంత శక్తివంతమైన పార్టీగా భారతీయ జనతా పార్టీ ప్రపంచంలో శక్తివంతమైన పార్టీ గా నిలిచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా నాయకులు అంగడలు సతీష్, పార్లమెంట్ కన్వీనర్ సురే గాంధీ, ఇంచార్జ్ ఎర్రపోతు అర్జున్, మహిళా అధ్యక్షురాలు బోనం గోపిక, చలపతి, రాజు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునిపెడలోని సి ఎస్ ఐ నూతన మందిరానికి వితరణ....



**కృత్తివెన్ను,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామ పంచాయతి దళితవాడలో నూతనంగా నిర్మిస్తున్న సిఎస్ఐ మందిరా నిర్మాణానికి మునిపెడ గ్రామ వాస్తవ్యుడు గంటా వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం గంటా రాంబాబు వారి కుటుంబ సభ్యులు కలిసి 1,05000 ప్రార్ధనా మందిరానికి వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు....

# భీమవరం బస్సు సర్వీసును పునరుద్ధరించండి.. కృత్తివెన్ను కూటమి నాయకులు....



**కృత్తివెన్ను,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలకు సంబంధించి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే మచిలీపట్నం వయా బంటుమిల్లి మీదుగా భీమవరం బస్సు సర్వీసును పునరుద్ధరించాలని సోమవారం నాడు మచిలీపట్నం డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన కృత్తివెన్ను కూటమి నాయకులు. పెడన శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ సూచనల మే-రకు, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ఆదేశాల మేరకు మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ కలిసి భీమవరం బస్ సర్వీసును పునరుద్ధరించాలని, అలాగే కాకినాడ సర్వీస్ ను కృత్తివెన్నులో రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయవలసిందిగా డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించి ఆ బస్సు సర్వీసులు విద్యార్థులకు ఎంత ఉపయోగకరమో మేనేజర్ కు వివరించారు. డిపో మేనేజర్ ను కలిసిన వారిలో డి సి చైర్మన్ నెక్కంటి భాస్కరరావు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసీరావు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కూనసాని చిన్నా కృత్తివెన్ను శివాలయం చైర్మన్ చేకూరి వెంకట్రావు ప్రధాన కార్యదర్శి యాదం రెడ్డి కొండ తదితరులు పాల్గొన్నారు....

# అంకితభావంతో చేసిన సేవలు మరువలేనివి

-ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరరావు



**అమలాపురం,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** దేవాలయాల అభివృద్ధికి రాంబా బు చేసిన సేవలు అమోఘమైనవని ఆయన సేవలను మర్చిపోలేని వని ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అమలాపురం డివిజన్ రామలింగేశ్వరరావు కొనియాడారు. యాండ్ర రాంబాబు పదవి విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సన్మాన సభలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పేరూరు గ్రూప్ టెంపుల్స్ కు రికార్డ్ అసిస్టెంట్ గా 43 ఏళ్ల పాటు పనిచేయడం చిన్న విషయం కాదని అన్నారు. శ్రీముత్యాల మ్మ ,శ్రీ రాజ్య లక్ష్మమ్మ, శ్రీలక్ష్మీనరసింహస్వామి , శ్రీ సోమేశ్వర స్వామి ల దేవాలయాలకు ఆయన రికార్డు అసిస్టెంట్ గా ఎన్నో సేవలు అందించారన్నారు. అలాగే రాంబాబు పని చేసిన కాలంలో ఉన్నత స్థాయి అధికారుల మనలను పొందుతూ 43 ఏళ్లపాటు సేవలందిం చడం మామూలు విషయం కాదని ఆయన కొనియాడారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ దేవస్థానం లో పనిచేయడం ఏనాడో చేసుకున్న అదృష్టమని తాను పనిచేసిన ప్రతి చోట అధికారులు తనకు అన్ని విధాల సహకరించారని వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .అనంతరం రాంబాబు దంపతులకు కే కార్తిక, గంగాధర్ , ఎస్ మహేంద్ర , ఆర్ .రామచంద్ర కుమార్ తోపాటు మాజీ ఈవో బొక్కవెంకటేశ్వరరావు తదితరులు పాల్గొనీ పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రాంబాబు బంధువులు అభి మానులు దేవస్థానం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఏం.ఎల్.ఏ. బూచేపల్లి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నేత బొట్లా



**ఒంగోలు,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారి ని ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్లా రామారావు. అయన తోపాటు జిల్లా మేధావుల విభాగం కార్యదర్శి తొట్టెంపూడి సురేష్, యువజన విభాగం నాయకుడు బొడ్డు వేణు తదితరులు ఉన్నారు.

# డ్రైనేజ్ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం

**- మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 6 (వార్తాప్రభ):**డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.నెహ్రూనగర్, గోపినగర్ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన,పాత ఓపెన్ నాలాల స్థానంలో ఆర్‌సీసీ పైప్‌లైన్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.వర్షపు నీటి నిల్వ, మురుగునీటి సమస్యలు తగ్గుతాయని పేర్కొంటూ ప్రజలు సహకరించాలని కోరారు.ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు.రేషన్ కార్డుల మంజూరుపై అధికారులతో మాట్లాడి అర్హులకు వెంటనే అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# "గుడ్ లైఫ్ క్లినిక్" శుభారంభం

**బస్తీలో నివసించే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయం**

**-మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 6 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ-బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "గుడ్ లైఫ్ పాలిక్లినిక్"ను మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బస్తీలలో నివసించే పేద ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు.ఆర్థికంగా బలహీన వర్గాలకు పెద్ద ఆసుపత్రులకు వెళ్లడం కష్టమయ్యే నేపథ్యంలో ఇలాంటి పాలిక్లినిక్‌లు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు.గుడ్ లైఫ్ పాలిక్లినిక్‌లో జనరల్ ఫిజీషియన్‌తో పాటు పిల్లల వైద్యులు, మహిళల ఆరోగ్య నిపుణులు (గైనకాలజిస్ట్) మరియు ఇతర స్పెషలిస్టులు సేవలందించనున్నారని తెలిపారు.తక్కువ ఖర్చుతో పరీక్షలు, మందులు అందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా వైద్యులు డా.యం. ప్రశాంత్, డా. కే. కార్తీక్‌లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, సయ్యద్ ఉస్మాన్, షేక్ ఇమామ్, షేక్ జలీల్, సయ్యద్ ఘని,మంగలి కృష్ణ, సంజు,సయ్యద్ అమీనుద్దీన్, నదీమ్,సంతోష్, విజయ్ కుమార్, అబ్దుల్ రజాక్, హనుమంత రావు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...



**గుడ్లవల్లేరు: ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి** భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.


**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

IP 20/2023

కావూరి మదుషా
------పిటీషనర్

మరియు

విన్నకోట దుర్గేష్ నందిని & వగైరాలు
------ రెస్పాండెంట్

**R1:**
విన్నకోట దుర్గేష్ నందిని
W/o మాధవ రావు
R/o ఎల్.బి. నగర్,
హైదరాబాద్

**R4:**
ఉప్పు లలిత
W/o నాగరాజు
R/o చింతల్, గణేష్ నగర్
హైదరాబాద్

పై నెంబర్ IP 20 / 2023 లో రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 10-04-2026న వాయిదా అయిఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

**వాయిదా తేది:-10-04-2026**
**(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**వై.వి. నాగభూషణరావు,**
**బి. కరుణ**
**పిటీషనర్ తరుపున**
**న్యాయవాదులు, మచిలీపట్నం**
**Cell: 9866635657**


## గోదావరి ఒలింపియాడ్ లో గుడ్లవల్లేరు విద్యార్ధినికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ...



**గుడ్లవల్లేరు: ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి**రాజమండ్రికి చెందిన గోదావరి ఒలింపియాడ్ సంస్థ వారు 6నుండి 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో నిర్వహించిన ఒలింపియాడ్ ప్రాథమిక పరీక్షల నుండి గుడ్లవల్లేరు ఎ. ఎ. ఎన్. ఎమ్ అండ్ వి. వి.ఆర్ఎస్.ఆర్ స్కూల్ విద్యా ర్థులు 39మంది ఫైనల్ లెవెల్ కి ఎంపిక అయినారు. ఫైనల్ లెవెల్ పరీక్షలలో 9వ తరగతి విద్యార్థిని సిహెచ్.గ్రీష్మ నాగ భార్గవి 60/60 మార్కులతో స్టేట్ టాపర్‌గా నిలిచిందని ఆ స్కూల్ డైరెక్టర్ నారా యణం శ్రీనివాస మూర్తి సోమవారం విలేకరులకు తెలిపారు. 10వ తరగతి కి చెందిన కొడాలి తేజశ్రీ 56/60 మార్కులతో స్టేట్ 6వ ర్యాంకర్‌గా నిలిచిందన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులు ఇరువురిని స్కూల్ యాజమా న్యం, డైరెక్టర్, ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ అభినందించారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యా యులు వి.శివకామేశ్వరరావు, ఎన్.విజయ బాబు, జె.నాగార్జున రావు, పి.ఫిబే, జి.ఎం. సత్యబాబును అభినందించారు.

# మిన్నంటిన బీజేపీ ఆవిర్భావ వేడుకలు!!

**● గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం ● దేశ సేవలో బీజేపీ అగ్రగామి ● సంక్షేమ పథకాలే ఆయుధాలు ● సబ్కా సాథ్ - సబ్కా వికాస్ ● కందుల సంధ్యారాణి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని అక్బర్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక నాయకులు కుమార్, మురళీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 1980లో స్థాపించబడిన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించి, దేశభక్తి, అభివృద్ధి అనే ప్రధాన సూత్రాలతో దేశ సేవకు అంకితమైందని కొనియాడారు. ప్రధానమంత్రి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి వంటి పథకాలు దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయని, "సబ్కా సాథ్, సబ్కా వికాస్" నినాదంతో పార్టీ ముందుకు సాగుతోందని ఆమె వివరించారు. కార్యకర్తలు గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్క్ స్థలాన్ని అక్రమంగా ఇతర అవసరాలకు మార్చవద్దు.

**-"జనం కోసం" సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 6 (వార్తాప్రభ ):**చందానగర్ పరిధిలోని సర్వే నంబర్ 125లో పార్కు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకొని,సర్వే నంబర్ 267లో అక్రమంగా ఎల్‌ఆర్‌ఎస్ పొందిన వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది.ఈ విషయంపై పలుమార్లు కాలనీ అసోసియేషన్ అధికారులు, సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పార్కు స్థలాన్ని అక్రమంగా ఇతర అవసరాలకు మార్చే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ 'జనం కోసం' సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో డిఫెన్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రసాదరాజు,కృష్ణారావు, కుమారస్వామి,మహేశ్వరరెడ్డి తదితరులు మియాపూర్‌లోని జోనల్ కార్యాలయం,డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజల కోసం కేటాయించిన పార్కు స్థలాన్ని అక్రమంగా ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా స్వాధీనం చేసుకోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దొంగ ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేసి పార్కు స్థలాన్ని యథాతథంగా కాపాడాలని డిమాండ్ చేశారు.

# సింగరేణి సిరి.. క్వార్టర్లలో మురికి!!

**● అధికారుల నిర్లక్ష్యానికి కార్మికుల బలి ● బస్ స్టాండ్ క్వార్టర్ల దుస్థితి గబ్బు? ● డ్రైనేజీల దిగ్బంధం - రోడ్లపైనే మురుగు తాండవం ● ముక్కు పుటలదిరే దుర్వాసన.. నరకానికి కేరాఫ్ అడ్రస్ ● దోమల దండు.. రోగాల పండుగ: చిన్నారుల ఆరోగ్యానికి భరోసా ఏది?**





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** నల్లబంగారాన్ని వెలికితీస్తూ దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి కార్మికుల బతుకులు మాత్రం చీకట్లోనే మగ్గుతున్నాయి. అధికారుల తీవ్ర నిర్లక్ష్యం కారణంగా కార్మిక వాడలు నరకప్రాయంగా మారాయి. ముఖ్యంగా గోదావరిఖని బస్ స్టాండ్ సమీపంలోని సింగరేణి క్వార్టర్ల పరిస్థితి వర్ణనాతీతంగా తయారైంది.

**మురుగు ముట్టడిలో నివాసాలు** గత కొంతకాలంగా ఇక్కడి డ్రైనేజీలు పూడిక తీయక నిండిపోయాయి. మురుగు నీరు పోవడానికి దారి లేక రోడ్లపైకి ఉరకలు వేస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తం కావడంతో కార్మికుల ఇళ్ల ముందు మురుగు నీరు నిలిచి 'మినీ కుంటలను' తలపిస్తోంది. క్వార్టర్ల నుంచి బయటకు రావాలంటేనే కార్మిక కుటుంబాలు జంకుతున్నాయి.

**ముక్కు తెరవలేని స్థితి.. రోగాలకు నిలయంగా వాడలు** మురుగు నీరు నిల్వ ఉండటంతో ఆ ప్రాంతమంతా భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. ముక్కు మూసుకోకుండా క్వార్టర్ల పరిసరాల్లో ఒక్క నిమిషం కూడా నిలబడలేని పరిస్థితి నెలకొంది.అంటువ్యాధుల భయం దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులు విష జ్వరాల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు ఏడ ఉన్నారు?** "సింగరేణి సంస్థకు లాభాలు తెచ్చిపెట్టే కార్మికుల సంక్షేమం పట్టదా?" అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇన్ని రోజులుగా గబ్బు కొడుతున్నా, రోడ్లపై మురుగు పారుతున్నా అధికారుల అడ్రస్ లేకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏసీ గదుల్లో కూర్చునే అధికారులకు కార్మికుల కష్టాలు కనబడటం లేదా అని నిలదీస్తున్నారు.

**ఇదేమీ గబ్బు సామీ.. ఇక్కడ ఉండలేకపోతున్నాం** పన్నులు కడుతున్నాం, కష్టపడి పని చేస్తున్నాం.. కానీ కనీసం మురుగు కాల్వలు శుభ్రం చేయించే నాథుడే లేడు."

– ఓ కార్మిక కుటుంబ సభ్యుడి ఆవేదన

**తక్షణమే స్పందించాలి!!** బస్ స్టాండ్ క్వార్టర్స్ ప్రాంతంలో నెలకొన్న ఈ అధ్వాన్న పరిస్థితిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ చల్లించి కార్మిక వాడలను గబ్బు నుండి విముక్తి చేయాలని కార్మిక సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉరేసుకొని యువకుడు మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి** సుజాతనగర్,ఉరేసుకున్న యువకుడు చికిత్స పొందుతూ సోమవారం మృతి సుజాతనగర్ 23 డివిజన్ పరిధిలోని వేపలగడ్డ చెందిన వీరబాబు(36) శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు గమనించిన కుటుంబ సభ్యులు తాడు కోసి కిందికి దించి ఆస్పత్రికి తరలించారు గత రెండు రోజులకు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీరబాబు గత కొంతకాలంగా సుజాతనగర్ లోనే ఓ పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు అతడు బంకులో పెట్రోల్ విక్రయించిన డబ్బులు కొంత సొంతగా వినియోగించుకోవడంతో యాజమాన్యం మందలించింది డబ్బులు వాడుకున్న వీరబాబు భయపడి విధులకు రాలేదు బంకు యాజమాన్యం వాడుకునే డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో ఆందోళన చెందాడు తన దగ్గర డబ్బులు లేకపోవడంతో యాజమాన్యానికి డబ్బులు చెల్లించలేదు యాజమాన్యం డబ్బులు చెల్లించాలని లేకపోతే పోలీస్ కేసు అవుతుందని చెప్పడంతో భయపడ్డ వీరబాబు ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తుంది వీరబాబు కుటుంబ సభ్యులు బంకు వద్ద ఆందోళన చేయడంతో కొంత నగదు మొత్తం ఇచ్చేందుకు యాజమాన్యం ఒప్పుకున్నట్లు తెలుస్తుంది ఒక కార్మికుడి ప్రాణం ఖరీదు కట్టిన పెద్దలు పంచాయతీ చేసి ఒక ప్రాణం ఖరీదు వెలగట్టారు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాకపోవడంతో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు

# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు.



**కూకట్ పల్లి,ఏప్రిల్ 6(వార్తాప్రభ):**శేర్లింగంపల్లి నియోజకవర్గం,248 వెంకటేశ్వర నగర్ డివిజన్ దినబంద్ కాలనీ చివరస్తలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న న్యూఢిల్లీలో అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ, సాంస్కృతిక జాతీయవాదం, అభివృద్ధి, మంచి పాలన లక్ష్యాలతో ముందుకు సాగుతూ నేడు దేశంలో అగ్రగామి రాజకీయ శక్తిగా నిలిచింది.పార్టీ స్థాపనకు 47 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలను స్మరించుకుంటూ జెండా ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు పంతంగి బాలు యాదవ్ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,గోవర్ధన్ చారి , రాజిరెడ్డి డివిజన్ జీఎస్ శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు,గోపాలరావు,డివిజన్ ఎస్సీ మోచ అధ్యక్షులు కుమార్ డివిజన్ సెక్రెటరీ రజిని,డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్, సీనియర్ నాయకులు సాయికుమార్ మహిళ నాయకులు రేణుక, శ్రీనివాస్ యాదవ్,లక్ష్మణ్ లోకేష్, అప్పారావు,ప్రతాప్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## రోడ్డుపై ఇసుక, కంకర కుప్పలు వేస్తే కఠిన చర్యలు!!

**రామగుండం సుందరీకరణే లక్ష్యం**
**మేయర్ మహంకాళి స్వామి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి సోమవారం 52వ డివిజన్ కాకతీయ నగర్‌లో పర్యటించి, రోడ్లపై ఇసుక, కంకర కుప్పలు వేసి రాకపోకలకు ఆటంకం కలిగిస్తే జరిమానాలతో పాటు తరలింపు ఛార్జీలు వసూలు చేస్తామని హెచ్చరించారు. ఇంటి నిర్మాణ సామాగ్రి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అందిన ఫిర్యాదుల నేపథ్యంలో, రోడ్లపై సామాగ్రి ఉంచిన వారికి తక్షణమే వాటిని తొలగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నగర సుందరీకరణలో భాగంగా జేసీబీలు, బ్లేడ్ ట్రాక్టర్లు, పారిశుధ్య కార్మికుల సహాయంతో కిలోమీటరు మేర మురుగు కాలువలో పూడికను, పిచ్చిమొక్కలను తొలగించి స్థానికుల ఏళ్లనాటి సమస్యను పరిష్కరించారు. కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరుతూనే, శిథిలమైన కాలువలను నిర్మించాలని, అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే, నగర పాలక సంస్థ చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని కోరగా, ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్, పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## దేశ సేవకు అంకితమైన పార్టీ బిజెపి

**బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్**




**- మియాపూర్,ఏప్రిల్ 6 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌బిఆర్ అపార్ట్‌మెంట్ వద్ద జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బి.జె.పి.డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశ సేవకు అంకితమైన పార్టీ అని, ప్రతి కార్యకర్త దేశభక్తి, సేవా భావంతో పనిచేస్తూ పార్టీని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ గౌడ్, మాణిక్ రావు, మనోహర్, గుండె గణేష్, రాజేష్, అభిరామ్, రత్నకుమార్, విజేందర్, జాజిరావు శ్రీను, చందు, కమల్ పాండే, చోటారాం, రాము, పి. నాగులు, అప్పారావు, వినోద్, శివ భాష, ప్రభాకర్, మన్యం వెంకట్, వెంకటరమణ తదితరులు,శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు మరియు పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## " బిజెపి" దేశ భద్రత, సంక్షేమం అందించే పార్టీగా నిలదొక్కుకుంది

**- మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 6 (వార్తాప్రభ):**భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.గౌలిదొడ్డి,నానక్‌రామ్‌గూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ కార్యకర్తల శక్తితో బీజేపీ దేశ రాజకీయాల్లో అగ్రశ్రేణి పార్టీగా ఎదిగిందన్నారు.అటల్ బిహారీ వాజపేయి,నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీ అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.అనంతరం నానక్‌రామ్‌గూడలో రూ.49 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించి,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## చెల్లుబోయిన రాజకీయం.. చెల్లట్లేదా..!

మాజీ మంత్రి.. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ రాజకీయం చప్పగా సాగుతోందా? ఆయన మాటకు.. విన్నపాలకు కూడా.. పార్టీలో ఎక్కడా పట్టింపు లేకుండా పోయిందా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. ఆయన మనసు.. ఒకచోట ఉండగా.. పార్టీ మాత్రం మరో చోట కేటాయించింది. వాస్తవానికి ఈ తరహా పరిస్థితిని చాలా మంది ఎదుర్కొంటున్నారు. అయితే.. వారంతా మౌనంగా ఉంటున్నారు. కానీ, చెల్లుబోయిన అలా ఉండాలని ప్రయత్నిస్తున్నా.. స్థానికంగా ఉన్న సామాజిక వర్గం బాధ్యత.. వారిని మెప్పించడంతో పాటు.. పార్టీ పరంగా పోటీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆయన మౌనంగా ఉండలేకపోతున్నారు. నాకు ఏదో ఒకటి తేల్చేయండి... అంటూ పార్టీ అధిష్టానాన్ని ఆయన కోరుతున్నారు. గత రెండు మాసాల నుంచి ఆయన సజ్జల రామకృష్ణారెడ్డికి తరచుగా ఫోన్లు చేస్తున్నారని.. జగన్ అప్పాయింట్ మెంటు కోసం ప్రయత్నిస్తున్నారని సమాచారం. ప్రధానంగా చెల్లుబోయిన మనసంతా రామచంద్రాపురం నియోజకవర్గంపైనే ఉంది. గత ఎన్నికల్లో ఇక్కడ తాను పోటీ చేసి ఉంటే గెలుపు గుర్రం ఎక్కి ఉండేవాడినని ఆయన చెబుతున్నారు. కానీ.. ఆ ఎన్నికల్లో రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సి వచ్చింది. కానీ, ఇక్కడ చెల్లుబోయినను ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఇక, వచ్చే ఎన్నికల్లో అయినా.. తన ఇలాకా రామచంద్రపురం నుంచి పోటీ చేయాలని చెల్లుబోయిన భావిస్తున్నారు. కానీ, ఇక్కడే ముగ్గురు ఈ సీటు కోసంప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. వీరిలో ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు పిల్లిసుభాష్..తన కుమారుడిని రంగంలోకి దించేయాలని చూస్తున్నా రు. మరోవైపు తనకు కలిసి వచ్చిన సీటుగా చెబుతున్న మరో కీలక నేత కూడా ఇదే ప్రయత్నంలో ఉన్నా రు. దీంతో చెల్లుబోయిన విషయాన్నితేల్చకుండా పార్టీ డైలామాలో పెట్టింది. ఇదే చెల్లుబోయినకు నచ్చడం లేదు. అలాగని బయటకు కూడా రాలేరు. మాజీ మంత్రిగా ఆయన ఇప్పటికీ డిగ్నిటీ మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానిక కార్యకర్తలకు దూరంగా ఉంటున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ పరిణామాలు.. చెల్లుబోయిన మాటను చెల్లకుండా చేస్తున్నాయన్న టాక్ వినిపిస్తున్నాయి.

## బీజేపీ కి క్రమశిక్షణ, దేశభక్తి, నిబద్దత అనే సిద్ధాంతాలే పునాది

**మోదీ నాయకత్వంలో భారత దేశం దూసుకు పోతుంది.**

**పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి )** ఎన్టీఆర్ జిల్లాలో బీజేపీ 47 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని దొనబండ గ్రామంలో. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పార్టీ జెండా ను ఎగురవేసారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ భరత మాతను కాపాడాలని ఉద్దేశ్యంతో స్థాపించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, నిబద్దత అనే సిద్ధాంతాల ఆధారంగా పార్టీ ఏర్పడిందనీ తెలిపారు.. వాజపేయి ,అద్వానీ.. మురళీ మనోహర్ జోషీ వంటి మహనీయులు పార్టీని బలోపేతం చేయటంలో కీలక పాత్ర పోషించారనీ కొనియాడారు.. అరుణ్ జైట్లీ, సుష్మా స్వరాజ్, వంటి వారు కష్టపడి సంకీర్ణ ప్రభుత్వాలను ముందుకు తీసుకెళ్లారన్నారు.. సంకీర్ణ రాజకీయాల ఆరంభంలో వాజపేయి గారు ప్రధాన మంత్రిగా రాష్ట్రాల అభివృద్ధికి బాటలు వేశారనీ వివరించారు.. నాడు పీవీ నరసింహారావు ప్రవేశ పెట్టిన గ్లోబలైజేషన్ పాలసీలను వాజపేయి మరింత విస్తృతం చేశారనీ వివరించారు.. ప్రస్తుతం గత 12 ఏళ్లుగా పాలనలో అనుభవజ్ఞుడైన మన ప్రధాని మోడీ ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారూ.. ఇతర దేశాల్లో సైతం రొమ్ము తట్టి గట్టిగా భారత దేశ కీర్తిని చాటారనీ గుర్తు చేశారు. భారత దేశంలో అనేక రాష్ట్రాలలో ఎన్డీఏ డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి జరిగిందనీ తెలిపారు.. కూటమి లో ఉన్నప్పటికీ కుల మతాలకు అతీతంగా ఏపీ లోనూ బిజెపి సమర్ధ నాయకత్వానీ ఏర్పాటు చేసుకోవాలనీ పిలుపునిచ్చారు.. ఏపీ లో బీజేపీ బలోపేతం కోసం నేటి తరం యువకులంతా నాయకత్వం తీసుకుని నిజమైన ప్రజా సేవకి నడుం బిగించాలనీ సూచించారు.. కార్యక్రమంలో స్తానిక యువకులకు బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరిశ్రీరామ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మట్టా ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి , మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి , ఎన్టీఆర్ జిల్లా ఐటీ కన్వీనర్ కుమార్.. జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోలే శాంతి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు..

## అలుపెరుగని పోరాటయోధుడు



శ్రమిస్తాడు మన కోసము
భగీరథుడు జగతిలో
తెస్తాడు మధుమాసము
కష్టానికి ఆనవాలు
నిలవెల్లా త్యాగాలు
అదే అదే రైతన్న
అక్షరాల నిజమన్న
దేశానికి వెన్నెముక
అభివృద్ధికి పట్టుకొమ్మ
అవనిలోన హాలికుడు
అసలు సిసలు మొనగాడు
ఉంటేనే అన్నదాత
కడుపుకింత మెతుకులు
గౌరవించు అంచేత
వసుధలో గౌరవనీయులు
అహర్నిశలు పొలంలో

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు
, ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# నేడు(ఏప్రిల్ 7న) ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం

## ప్రజలు, ప్రభుత్వాల సంఘుడితం తోనే ప్రజా రోగ్య పరిరక్షణ సాధ్యం !

ఆరోగ్యవంతమైన ప్రజలే ఏ దేశానికైనా వెన్నెముక .నేడు ఆ వెన్నముక మనదేశంలో వయస్సుతో నిమిత్తం లేకుండా అనేక రకాల వ్యాధులతో అష్ట వంకర్లు తిరిగిపోతోంది. అరిగిపోతుంది .అనారోగ్యం పాలవుతోంది. అలసిపోతోంది. వైద్యం, శస్త్ర చికిత్సల, ఆర్థిక భారం తప్పడం లేదు. ఈ భారాలు ధనిక, పేద బేధం లేకుండా జీవన ప్రమాణాలను కృంగతీస్తున్నాయి. నేటి మనిషి ఆయుషు అయితే పెరిగింది గాని, ఆరోగ్యకర జీవనం అయితే ఉండడం లేదు .సంపాదనలో ఆహారం కోసం ఎంత ఖర్చు చేస్తున్నామో, ఆరోగ్యం కోసం కూడా అంత ఖర్చు చేయాల్సి వస్తోంది .ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం" శాస్త్ర , సాంకేతికతల ఆధారంగా ప్రపంచవ్యాప్త సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం సంఘటితమవుదాం !"అనే నినాదాన్ని ఇచ్చింది. కేవలం మనుషుల పైనే దృష్టి పెడితే ఆరోగ్య పరిరక్షణ సాధ్యం కాదని, అడవులు, చెట్లు, జంతు జాలాల పరిరక్షణతో పర్యావరణ పరిరక్షణ ద్వారానే మనిషి ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందని ఈ నినాదం లక్ష్యాలలో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేస్తోంది. ఏ దేశ ప్రజల ఆరోగ్యానికయినా స్థూలంగా నాలుగు రకాల ముప్పులు పొంచి ఉన్నాయి. నేడు వయసుతో సంబంధం లేకుండా వస్తోన్న అంటు వ్యాధులు (కమ్యూనకబుల్ డిసీజెస్ ),అంటువ్యాధులు కాని వ్యాధులు (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్), పుట్టుకతో జన్యువుల ద్వారా, అవయవ నిర్మాణ లోపాల కారణంగా వస్తున్న వ్యాధులు, వయస్సు పెరుగుదలతో వచ్చే వృద్ధాప్య వ్యాధులు. వీటినే డీ జనరేటివ్ డిసీజెస్ అని కూడా అనవచ్చు. నేడు వృద్ధాప్య వ్యాధుల్లో కూడా కొన్ని నియంత్రించవచ్చు. కొన్నింటికి తగిన చికిత్స, జాగ్రత్తలతో అధిగమించి ఆరోగ్యకర జీవితం పొందవచ్చు. మన దేశ ప్రజారోగ్యపరిస్థితుల విషయానికొస్తే... పరాన్నజీవ (పారాసైటిక్), బ్యాక్టీరియల్, ఫంగల్ ,వైరల్ అంటువ్యాధులు తగ్గినట్లు కనిపిస్తున్న వ్యాప్తి మాత్రం జరుగుతూనే ఉంది .కొన్ని రాష్ట్రాలలో కొన్ని సీజన్లలో ఆయా వ్యాధులు విజృంభిస్తూనే ఉన్నాయి. కరోనాలా అవి విరుచుకుపడనందున మనం వాటిపై దృష్టి సారించడం లేదు. పరాన్న జీవ వ్యాధుల్లో ఇంకా మలేరియా మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. బ్యాక్టీరియల్ వ్యాధుల్లో టైఫాయిడ్, నిమోనియా, ఆంత్రాక్స్, మెలిడీయోసిస్ , స్క్రబ్ టైపస్ వంటి వ్యాధుల్ని చూస్తూనే ఉన్నాం .క్షయ వ్యాధి వ్యాప్తి వేగం పెరుగుతుందని ప్రభుత్వ గణాంక వివరాలే తెలుపుతున్నాయి. ఫంగల్ వ్యాధుల వల్ల కూడా మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. కరోన, డెంగు, చికెన్ ఫాక్స్, చికెన్ గునియా, ఎన్ సెఫిలైటిస్ , నిఫా, బర్డ్ ఫ్లూ,మీజిల్స్ వంటి వ్యాధులతోపాటు ప్రమాదకర హెచ్ఐవి, హెపటైటిస్ బి, హెపటైట్ సి వంటి వైరల్ వ్యాధులు ఆరోగ్య సమస్యల్ని సృష్టిస్తూనే ఉన్నాయి. ఇటీవల ప్రమాదకర హెచ్ఐవి, హెపటైటిస్ బి, సి వైరస్ ల వ్యాప్తి వేగం పెరుగుతుందని చెప్పక తప్పదు. అంటు వ్యాధులలో వైరల్ వ్యాధులకు తప్ప మిగతా అ్న రకాల వ్యాధులకు పూర్తి చికిత్స ఉన్న, మరణాలు సంభవించడం మన ఆరోగ్య వ్యవస్థ విఫలత్వానికి నిదర్శనం. అంటు వ్యాధులు కాని వ్యాధుల విషయానికొస్తే దేశవ్యాప్తంగా మధుమేహం, అధిక రక్తపోటు, క్యాన్సర్ బాధితుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది .ఇవి జీవితకాలం క్రమం తప్పకుండా మందులు వాడాల్సిన దీర్ఘకాల వ్యాధులు కావడంతో ప్రజలపై ఎంతో ఆర్థిక భారం పడుతుంది. . పకృతి వైపరిత్యాలు, యుద్దాలు , అగ్ని , రోడ్డు ప్రమాదాల వల్ల కూడా ప్రజల ఆరోగ్యానికి భంగం కలికిస్తున్నాయి . ఫలితంగా జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. పుట్టుకతో జన్యుపరంగా వచ్చే వ్యాధులు , అవయవనిర్మాణ లోపాలతో పుట్టే శిశువుల సంఖ్య నేడు పెరిగిపోతుంది. పుట్టినప్పటినుండే వారిని సాకటం తల్లిదండ్రులకు ఎంతో భారంగా మారుతుంది. అందుకు ఇటీవల ఆర్థిక సహాయం కోరుతున్న స్పైనల్ మస్కలర్ అట్రోఫీ కేసులే నిదర్శనం. 16 కోట్లు విలువ చేసే ఒక ఇంజక్షన్ కోసం తల్లిదండ్రుల పాట్లు వర్ణనాతీతం

ప్రజారోగ్య చైతన్యం, పరిసరాల పరిశుభ్రత, వైద్య సదుపాయాల కొరత వంటి ప్రధాన అంశాలలో ప్రజలు, ప్రభుత్వం సంయుక్తంగాకృషి చేస్తేనే మంచి ఫలితాలు సాధించగలం. నేడు ప్రజలందరికీ పౌష్టిక ఆహారం, వ్యాధుల వ్యాప్తికి గల కారణాలు ,నియంత్రణ, నిరోధక చర్యలు ,ముందు జాగ్రత్తలు తదితర విషయాల్లో శాస్త్రీయ అవగాహన తప్పనిసరి. పాఠశాల స్థాయి నుండే ఆరోగ్య పరిరక్షణ చర్యలను పాఠ్యాంశాలుగా పెట్టి అధ్యయనం చేయించడం ద్వారా శాస్త్రీయ అవగాహన చిన్న వయస్సు నుండే తీసుకురావాలి. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా వారిలో చైతన్యం రావాలి . నేటి సమాజంలో ఎవరికి వారు తమ దాకా వచ్చేదాకా పట్టించుకోని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వ్యాధుల నిరోధం ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్క పౌరుడు స్వీకరించాలి. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రభుత్వ బాధ్యత ఎంతో ఉంది. ప్రజారోగ్యం కోసం చేపట్టే పథకాలు, కార్యక్రమాలన్నీ కాగితాలలో చూపి నట్టుగా వాస్తవంలో ఉండడం లేదు .ప్రస్తుతం అలా ఉండే పరిస్థితులు కూడా సమాజంలో లేవు. ఆరోగ్యం రాష్ట్ర జాబితాలోదే అయినా, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ప్రత్యక్షంగా ప్రవేశించి సమాజంలో కొంత గందరగోళ పరిస్థితులకు దారితీస్తున్నాయి. వైద్య,ఆరోగ్య విద్యలో ప్రజారోగ్యంపై ఎంతో ప్రాధాన్యత గల సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఎస్. పి. ఎం)- ప్రజారోగ్య వైద్య విభాగం ప్రభుత్వ స్థాయిలో ,వైద్య కళాశాలల స్థాయిలో ,విభాగ స్థాయిలో తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది .వైద్య విద్యార్ధులు ఆ విభాగానికి అంత ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఉత్తీర్ణత అయితే చాలు అనుకుంటున్నారు. చాలా వైద్య కళాశాలలోని ఈ వైద్య విభాగంలో వైద్య విద్యార్థులకు ఆసక్తి కలిగించేలా ,ప్రాధాన్యతను గుర్తించే లా చెప్పే అధ్యాపకులు కరువవుతున్నారు. దేశంలో పెరిగిపోతున్న అంటు వ్యాధులకు మూల కారణం పరిసరాల పరిశుభ్రత. ఇందుకు ప్రజలు ప్రాధాన్యత ఇవ్వడం లేదు .ఎక్కడబడితే అక్కడ చెత్త చదారం వేసి మన పరిసరాలను మనమే అపరిశుభ్రం చేసుకుంటున్నాం. కార్పొరేషన్ ల లో ,మున్సిపాలిటీల లో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. మున్సిపల్ కార్మికులు ఒకరోజు చెత్త తీయక పోతే ఆరోజు ఆ వీధుల్లో నడవాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయి. ఫలితంగా అంటువ్యాధులు ఇంకా విజృంభిస్తూనే ఉన్నాయి. సురక్షిత మంచినీరు, పరిసరాల పరిశుభ్రత ద్వారా ఎన్నో అంటు వ్యాధుల్ని పూర్తిగా నిరోధించవచ్చు. ఆహారం లోని కల్తీలు ప్రజారోగ్యాన్ని తీవ్రంగా బలహీన పరుస్తున్నాయి. అప్పుడప్పుడు మరణాలు కూడా సంభవిస్తున్నాయంటే కల్తీలు ఏ స్థాయికి చేరాయో అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయంలో రసాయనిక ఎరువులు ,పురుగుమందులు, ప్రమాదకర కలుపు నివారణ మందులు భూములను, నీటిని విషపూరితనం చేస్తున్నాయి .కొన్ని ప్రమాదకరమందులపై నిషేధం ఉన్న అవి యదేచ్ఛగా బహిరంగ మార్కెట్లో దొరుకుతూనే ఉన్నాయి. నిషేధం కాగితాలకే పరిమితం అవుతుంది .ప్రజల జీవనశైలి లో చోటు చేసుకున్న మార్పులు మధుమేహం, అధిక రక్తపోటు, క్యాన్సర్లను పెంచేస్తున్నాయి. శారీరక వ్యాయామం తగ్గిపోతుంది .మానసిక ఒత్తిడి ఆందోళన పెరిగిపోతున్నాయి .నేడు వృద్ధాప్య ఆరోగ్య సమస్యలు ఎక్కువగా బయటపడుతున్నాయి . తమ పని తాము చేసుకునే పరిస్థితి ఉన్నప్పుడు పరవాలేదు కానీ, ఆ తర్వాత పరిస్థితి ఎంతో దయనీయంగా మారుతుంది. వైద్య సదుపాయాల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాలలోని సబ్ సెంటర్ల నుండి జిల్లా స్థాయి ఆసుపత్రులు, వైద్య విద్యాబోధన ఆసుపత్రులవరకు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వ్యాధి నిర్ధారణ, చికిత్సదుపాయాలు, వైద్య నిపుణులు ,మందుల కొరతతో సతమతం అవుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. ఎంతో ఆర్థిక భారం అవుతున్నాయి. వ్యాపార దృక్పథ కార్పొరేట్ ఆసుపత్రుల ప్రవేశంతో ప్రజలకు వైద్యం మరింత ఖరీదు అయిపోయింది. ఆరోగ్యశ్రీ నిధులు సకాలంలో ఇవ్వడం లేదు. ఇన్సూరెన్స్ సంస్థలు చాలా సందర్భాలలో ఏదో ఒక అభ్యంతరం పెట్టి ఎగగొట్టే ప్రయత్నం చేస్తున్నాయి .మనదేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రజారోగ్యం కోసం అనేక ప్రత్యేక పథకాలు అమలులో ఉన్న.... కారణాలు ఏవైనా అవి సంపూర్ణ ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యానికి వార్షికబడ్జెట్లో కేటాయించే నిధులు కూడా అత్యల్పంగానే ఉంటున్నాయి. నేడు మనదేశంలో వైద్యరంగం ఒక పెద్ద హెల్త్ కేర్ ఇండస్ట్రీ గా మారిపోయిన ఫలితంగా ప్రజలకు వైద్యం ఇంకాభారంగా మారిపోయింది. వైద్య రంగాన్ని సేవా రంగం గా గుర్తించడం మానేశాం .నేడు వైద్య ,ఆరోగ్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది .బడ్జెట్లో కేటాయింపులు పెంచాలి. వైద్యరంగంలోనూ, అనుబంధరంగాల్లోనూ పారమెడికల్ స్థాయి నుండి సూపర్ స్పెషలిస్టుల స్థాయి వరకు వైద్య విద్య బోధన కళాశాలలో విద్యా ప్రమాణాలు యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలి. వ్యాధుల నిరోధం, నిర్మూలన అంశాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి. ఆరోగ్య రంగంలో పనిచేసే సిబ్బందిలో ప్రజల్ని ఆరోగ్య విషయాల్లో చైతన్యవంతం చేసే విషయ పరిజ్ఞానపు నైపుణ్యాలను పెంచాలి. గ్రామీణ స్థాయి నుండే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి. ప్లాస్టిక్ వినియోగం, ఆహారంలో కల్తీలు, ప్రమాదకర పురుగుమందులు, మద్యం , మాదకద్రవ్యాలు ,గంజాయి వంటి తదితర ప్రజా ఆరోగ్య ప్రమాదకర అంశాలపై ఉక్కు పాదం మోపాలి. పర్యావరణ పరిరక్షణ చర్యలు సత్వరమే చేపట్టాలి . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్త శుద్ధితో పనిచేస్తే తప్ప ప్రస్తుత ప్రజారోగ్య పరిస్థితిని మెరుగుపరచలేం. ప్రజలందరి లోనూ ఆరోగ్యంపై ముందు జాగ్రత్తలు తీసుకునే చైతన్య రావాలి .ఇది ప్రజలు, ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే తప్ప సాధ్యం కాదు. అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చిన విధంగా శాస్త్ర, సాంకేతికతల ఆధారంగా సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం సంఘటితమవుదాం.

**డాక్టర్ టి .సేవకుమార్, వ్యవస్థాపకులు ,**
సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, గుంటూరు.మొబైల్: 9848391212

# పేద ప్రజల విద్యా దీపం ఎస్ కే పి వి





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థుల కోసం తక్కువ ఫీజులతో అంతర్జాతీయ స్థాయి విద్యను అందిస్తున్న విద్యాసేవా సంస్థ ఎస్. కె. పి. వి. వి. హిందూ హై స్కూల్స్ గ్రూప్ అని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో జక్కంపూడి, వైఎస్ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన డోకుపర్తి ఉపేంద్ర హై స్కూల్ ను ఆదివారం ఎంపీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాజధానిగా ఎదుగుతున్న అమరావతి ప్రాంతానికి ఈ స్కూల్ మణిహారంగా ఉంటుందన్నారు. ఆధునిక సమాజ అవసరాలకు తగినట్లుగా నైపుణ్యాల విద్యకు ప్రాధాన్యతనిస్తూనే విలువలు కలిగిన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు హిందూ హైస్కూల్స్ కమిటీ చేస్తున్న సేవను ప్రశంసించారు. క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్ వంటి అధునాతన శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు నేర్పించడానికి స్కూలు చేసిన ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తున్న హిందూ హై స్కూల్ కమిటీ విద్యా సేవకు అంకితమైందన్నారు. దేశ విదేశాల్లో హిందూ హై స్కూల్స్ విద్యార్థులు చాలా గొప్ప స్థానాల్లో ఉన్నారని, వారి సహకారంతో అమరావతి ప్రాంతాన్ని మరింత గొప్ప విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యాబోధనతోపాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న కమిటీ యాజమాన్యాన్ని అభినందించారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్రంలోనే 120 సంవత్సరాల పైబడిన చరిత్ర ఉన్న ఏకైక సంస్థ హిందూ హైస్కూల్ కమిటీ అన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టి. శేషయ్య గోపిశెట్టి మల్లయ్య మాట్లాడుతూ తమ సంస్థ అధునాతనంగా ప్రవేశపెడుతున్న కోర్సుల గురించి వివరించారు. విజయవాడ పరిధిలో ఆరున్నర ఎకరాల సువిశాలమైన ప్రాంగణం ఉన్న ఏకైక స్కూల్ తమదే అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు చైర్మన్ ఎం.ఎస్ బేగ్, రాష్ట్ర దూదేకుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చెన్నుపాటి శ్రీనివాసరావు, స్కూల్ ప్రిన్సిపాల్ పి. శ్యామల, హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణ రావు, స్కూల్ ఇన్చార్జి సెక్రటరీ డాక్టర్ టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ ఎన్డీఏ కార్యాలయంలో బిజెపి ఆవిర్భావ వేడుకలు..



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానీపురం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎన్టీఆర్ జిలా పార్టీ అధ్యక్షుడు అడ్డూరి. శ్రీరామ్ పార్టీ జెండా ను ఎగురవేశారు.. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ ప్రస్థానాన్ని శ్రీరామ్ ప్రస్తుతించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పగడాల కృష్ణ, జనరల్ సెక్రటరీలు విశ్వేశ్వరరావు సోమేశ్వరావు అల్లంకి శ్రీనివాసు, జ్ఞాన జయ బాలన్ వెంకటేష్ వినోదు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కందులు సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు మీరావలి, మనోజ్, చంద్రమౌళి ప్రతాపరెడ్డి యజ్ఞ శ్రీనివాస్ దుర్భశుల హుస్సేన్ పి వి ఆర్ డి ప్రసాద్ జవహర్ బోస్ పచ్చిపులుసు ప్రసాద్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## విపత్కర పరిస్థితుల్లో కూడా వినియోగదారులకు అందుబాటులో భారత్ గ్యాస్

**చిరువ్యాపారుల చెంతకే 5 కోలోల భారత్ గ్యాస్ సిలెండర్లు**

**భవానీ గ్యాస్ అధినేత గద్దె శ్రీహరి బాబు**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విపత్కర పరిస్థితుల్లో కూడా భారత్ గ్యాస్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని భవానీ గ్యాస్ అధినేత గద్దె శ్రీహరి బాబు వెల్లడించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా నేడు చిరు వ్యాపారుల చెంతకే 5 కిలోల గ్యాస్ సిలెండర్లు అందుబాటులో బహిరంగ మార్కెట్ లో లభించేలా అధికారులు తగిన చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. ఆదివారం ఉదయం విజయవాడ రూరల్ ప్రాంతంలో ఉన్న జక్కంపూడి కాలనీ గ్రౌండ్లో ""మినీ గ్యాస్ మ్యాక్స్ కంఫర్ట్ "" కార్యక్రమంలో భాగంగా బహిరంగ సేల్ కార్యక్రమం నిర్వహించారు. వలస కార్మికులకు పునుగులు, బజ్జిలు, న్యూడిల్స్ బండ్ల నిర్వాహకులు కేవలం ఆధార్ కార్డు, లేదా పాన్ కార్డులు చూపించి న వెంటనే వినియోగదారుల కు అక్కడికక్కడే సిలెండర్లు అందించారు. ఇరాన్--అమెరికా యుద్ధం వల్ల గ్యాస్ వినియోగదారుల కు విపత్కర పరిస్థితుల్లో ఇలా వినియోగదారుల ముంగిటకే భారత్ గ్యాస్ తీసుకొస్తున్న ఘనత తమ భారత్ గ్యాస్ కే చెందుతుందని ఈ సందర్భంగా హరిబాబు స్పష్టం చేశారు. కమర్షియల్ గ్యాస్ అందుబాటులో లేక కొన్ని హోటళ్లు మూతబడిన.. తరుణంలో భవానీ గ్యాస్ అధినేత గద్దె శ్రీహరి బాబు ఆధ్వర్యంలో కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు సైతం అందుబాటులో కి రావడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 5 కిలోలు గ్యాస్ సిలెండర్లు రెగ్యులేటర్ తో సహా రూ 1560 కి వినియోగదారుల కు అందించారు. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలెండర్లు రూ 2400 డిపాజిట్లు, రూ 2200 గ్యాస్ ధరలు వసూలు చేశారు. భారత్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్, జిల్లా కోఆర్డినేటర్ మండల్ సౌజన్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భవానీ గ్యాస్ అధినేత గద్దె శ్రీహరి బాబు తో పాటుగా సోషల్ వర్కర్ డి రాము,పత్తిపాటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సస్పస్యకు నాణ్యమైన పరిష్కారాలను అందించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదికలో వచ్చే ప్రజలకు ఉన్న సమస్యలకు నాణ్యమైన పరిష్కారాల అందించాలని విజయవాడకు సంస్థ కమిషనర్ ధ్యానచంద్రా అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కారం సోమవారం ప్రధాన కార్యాలయంలో గల గమామిడి కంట్రోల్ రూమ్ లో కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. జోనల్ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు తెచ్చే సమస్యలకు నాణ్యమైన పరిష్కారాల అందించాలని, ఈవారం తెచ్చిన సమస్యలకు శనివారం కల్లా పరిష్కారం అందించేటట్టు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలకు ప్రాధాన్యమిస్తూ వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ సోమవారం వచ్చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 19 ఫిర్యాదులు అందగా అందులో పట్టిన ప్రణాళిక సంబంధించినవి 11, ప్రజారోగ్యం 3 ఇంజనీరింగ్ 2, రెవెన్యూ విభాగం 1, హోసింగ్ 1, యూసీడి 1ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి.చంద్రశేఖర్, ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్)చంద్రశేఖర్, ఆర్ ఎఫ్ ఓ మల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ పి.మోహన్ బాబు, ప్రభాకర్, వి ఏ ఎస్ డి.హరీష్, బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామనాయుడు పల్లి లో బిజెపి జండా ఆవిష్కరణ



**ఆత్మకూరు ఏప్రిల్ 06 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం లోని మర్రి పాడు మండలంలోని రామానాయుడు పల్లి బస్టాండ్ సెంటర్లో జిల్లా భారతీయ జనతా యువమోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ నూనె హజరత్ యాదవ్ మరియు తలచీరు తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రిపాడు మండల అధ్యక్షులు బోగాల మురళి రెడ్డి పాల్గొని జెండా ఎగరేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మాచిరాజు వెంకటేశ్వర్లు అనంత సాగరం మండల అధ్యక్షలు అల్లంపాటి సాంబశివా రెడ్డి వాక వెంకటేశ్వర్లు మహేష్ వినోద్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కోనేరు సెంటర్ కు మోక్షం ఎప్పుడు?

● ఇరుకుమయం అయిన కోనేరు సెంటర్.! ● శుభ్రత, పరిశుభ్రత కరువు.! ● ఇబ్బందులు ఎదుర్కొంటున్న షాపింగ్ కాంప్లెక్స్ లు.

**మచిలీపట్నం ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి** ఎంతో చారిత్రక ప్రాశస్త్యం సంతరించుకున్న కోనేరు సెంటర్ స్థితిగతులు మారకపోవడం పట్ల నగర ప్రజలు నిరాశ, నిస్పృహలు, ఎదుర్కొంటున్నారు. ఇప్పటికీ కోనేరు సెంటర్ అపరిశుభ్ర వాతావరణంలో దుర్గంధ భరితంగా దర్శనం ఇస్తోందని నగర ప్రజలు చర్చించుకుంటున్నారు.

**చుట్టూ ఇరుకుమయం అయిన కోనేరు సెంటర్:**కోనేరు సెంటర్ చుట్టూ అక్కడే కార్ పార్కింగ్, అది చాలదన్నట్టు చిరు వ్యాపారుల వ్యాపారం వల్ల ఈ ప్రాంతం చాలా ఇరుకుమయంగా కనిపిస్తోంది. కోనేరు సెంటర్ చుట్టూ ఎప్పటినుండో వ్యాపార సముదాయాలున్నాయి. వాటిని ఆక్రమించి చిరు వ్యాపారులు ఆ వ్యాపార సముదాయాలకు అడ్డంగా వారి వ్యాపారం చేయడం వల్ల వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోనేరు సెంటర్ చుట్టూ ఇరుకుగా ఉండటం వల్ల నగర ప్రజలు అటు,ఇటు, సంచరించడానికి వీలు లేకుండా ఉన్న కాస్తంత రహదారులు ఇరుకుమయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు అత్యంత రద్దీగా ఉండే కోనేరు సెంటరు నిర్వహణ పట్ల ట్రాఫిక్ పోలీసులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారు. దీనిపై ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు కోనేరు సెంటర్లోని ట్రాఫిక్కును క్రమబద్ధీకరించడానికి, మూత్ర విసర్జన చర్యలను అరికట్టడానికి,తగిన రక్షణ చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

**కోనేరు సెంటర్ పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం:** బ్రిటిష్ కాలం నుండి ఎంతో ప్రాశస్త్యం ఉన్న కోనేరు సెంటరు నేడు అపరిశుభ్ర వాతావరణంలో కొట్టుమిట్టాడుతోంది. నిత్యం రద్దీగా ఉండే కోనేరు సెంటర్ చుట్టూ కొంతమంది పాదాచారులు మూత్ర విసర్జన చేయడం వల్ల ఆ ప్రాంతమంతా కలుషితమవుతోంది. దుర్వాసన దుర్గంధం నిండి ఉన్న ప్రాంతంలో, ప్రజలు ఆ చుట్టుపక్కలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరపాలక సంస్థ అధికారులు ఈ



విషయమై ప్రత్యేక దృష్టి పెట్టి సుందరమైన కోనేరు సెంటర్ ని నందనవనంగా తయారు చేస్తారని ఆశిద్దాం.

**షాపింగ్ కాంప్లెక్స్ మధ్యలోనే టాయిలెట్:**నిత్యం అనేక పనుల నిమిత్తం కోనేరు సెంటర్ కి వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తకుండా షాపింగ్ కాంప్లెక్స్ మధ్యలో ఒక టాయిలెట్ ని ఏర్పాటు చేశారు. కానీ దాని నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఆ చుట్టుపక్కల ప్రాంతం కూడా దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. దానికి తోడు మెజారిటీ ప్రజలు నట్ట నడుమున ఉన్న కోనేరు సెంటర్ మధ్యలో టాయిలెట్ సౌకర్యం ఏర్పాటు చేసినా, దానిని వినియోగించుకోవడానికి సంకోచిస్తున్నారు.

**వ్యాపారస్తులకు అడ్డంకిగా ఉన్న చిరు దుకాణాలు:**ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర బందరు ను భవ్య నగరంగా తీర్చిదిద్దాలనే సదాశయంతో ఆక్రమణల కట్టడికి చర్యలు తీసుకున్నారు. ఎక్కడపడితే అక్కడ అనుమతులు లేకుండా చిరు వ్యాపారాలు చేసుకునే వారి చర్యలను కట్టడి చేయడంలో భాగంగా నగరంలో అనేక ఆక్రమణలను తొలగించారు. మంత్రి ఉద్దేశం సరైనదైనా ఆచరణలో అనుకున్నది సాధించడం జరగడం లేదు. చిరు వ్యాపారులకు ప్రత్యేకంగా స్థలం కేటాయించి వారి వ్యాపారానికి అడ్డంకి లేకుండా చర్యలు తీసుకుంటే, కోనేరు సెంటర్ చుట్టూ ఉన్న ఆక్రమణల బెడద సమస్య పోతుంద నడంలో ఏమాత్రం సందేహం లేదు. కోనేరు సెంటర్ చుట్టూ నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లు ఉన్నాయి. వాటికి అడ్డంగా చిరు వ్యాపారులు వ్యాపారం చేయడం వల్ల వారి వ్యాపారాలు దెబ్బతింటున్నాయని గగ్గోలు పెడుతున్నారు.

**నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి దృష్టి అవసరం:**ఇటీవల మచిలీపట్నం నగరపాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా కృష్ణా జిల్లా డైనమిక్ కలెక్టర్ డీకే బాలాజీ నియమితులయ్యారు. వారు ప్రత్యేకంగా కోనేరు సెంటర్ ని సందర్శించి, ఆ చుట్టుపక్కల నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తే కోనేరు సెంటరు లో ఎప్పటినుండో పాతుకుపోయిన సమస్యలన్నీ పరిష్కార దిశకు వస్తాయని వ్యాపారస్తులు ఆశిస్తున్నారు. అలాగే చిరు వ్యాపారులకు కూడా వారు వ్యాపారం చేసుకుందుకు వీలుగా ప్రత్యేక స్థలాన్ని కేటాయిస్తే కోనేరు సెంటర్ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ లలో ఉన్న వ్యాపారులు సంతోషిస్తారు.

మచిలీపట్నం నగరాన్ని అత్యంత సుందర భరితంగా తీర్చిదిద్దాలనే ఆశయం మంచిదైనా, ఆచరణలో మాత్రం వెనకడుగు వేస్తున్నాం. మంత్రి కొల్లు రవీంద్ర, నగర ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సమిష్టిగా ఈ నగరాన్ని అందరూ మెచ్చే విధంగా తీర్చిదిద్దాలని ఆశపడుతున్నా, అందుకు అనుగుణంగా నగరపాలక సంస్థకు చెందిన అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రజలు ఆశిస్తున్న విధంగా,మెచ్చుకునే విధంగా, నగరం ఉండాలంటే అధికారులు తప్పనిసరిగా తమ విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తేనే సాధ్యపడుతుంది. ఈ విషయంలో మంత్రి కొల్లు రవీంద్ర, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారుల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, క్రింది స్థాయి సిబ్బందికి తగిన ఆదేశాలు ఇస్తేనే ఆచరణలో నగరం సుందర భరితంగా ఉంటుంది.!

## నేడు కొండపల్లిలో ప్రజా దర్బారు

**ఫిర్యాదులు స్వీకరించనున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజాదర్బారు. మంగళవారం కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజల నుండి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఫిర్యాదులు స్వీకరిస్తారు. అర్జీదారులు సమస్య క్లుప్తంగా తెలిపే అర్జీతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ పై మొబైల్ నెంబర్ వ్రాసి ఇవ్వాలని అధికారులు సూచించారు.

## కనీస మౌలిక సదుపాయాలు కల్పించండి

**కొండపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో జగనన్న కాలనీ ప్రజల ధర్నా**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి** కొండపల్లి (ఈలప్రోలు) జగనన్న కాలనీకి తాగునీరు అందించాలని ఆ కాలనీ ప్రజలు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ తమ కాలనీకి తాగునీరు సరఫరా చేయాలని, రోడ్లు నిర్మించాలని అనేక సార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. తాగునీరు కోసం కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలో విచ్చలవిడిగా వైన్ షాపులు, బార్లు ఏర్పాటు చేసి మద్యం ఏరులై పారిస్తున్న ప్రభుత్వం జగనన్న కాలనీకి గుక్కెడు తాగునీరు సరఫరా చేయలేకపోతుందని విమర్శించారు. జగనన్న కాలనీని మున్సిపాలిటీలో అనుసంధానం చేయకుండా, కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. 'మా ఓట్లు కావాలంటే... మా కాలనీ సమస్యలు పరిష్కరించాలి' అని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సీపీఎం పట్టణ కార్యదర్శి ఎం.మహేష్ నాయకత్వం వహించారు. జగనన్న కాలనీకి చెందిన బాలాజీ, దేవి, మహిళలు పాల్గొన్నారు.

## ఎస్టీ కాలనీ వాసుల సమస్యలపై కె.వి.పి.ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ



**ఆత్మకూరు ఏప్రిల్ 6 (వార్తాప్రభ)**నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 2వ వార్డ్ వెంకట్రావుపల్లి ఎస్టీ కాలనీ వాసులకు ఇళ్ల స్థలాలు మరియు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ కెవిపిఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎస్టీ కుటుంబాలు ఇళ్లులేక పూరీ ఇళ్లలో నివసిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. వెంటనే వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎస్టీ కాలనీ వాసులకు స్మశాన వాటిక కూడా లేకపోవడంతో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్వోకు వివరించారు.వారి వినతిపై స్పందించిన ఎమ్మార్వో సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివయ్య సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు నాగేంద్ర తో పాటు ఎస్టి కాలనీవాసులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని అభివృద్ధి అడ్డుకోవడం జగన్ తరం కాదు

**విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని , అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడం పులివెందుల ఎమ్మెల్యే వైసిపి జగన్మోహన్ రెడ్డి తరం కాదని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అమరావతి సంబరాలు డివిజన్ లోని స్థానిక నైజం గేట్ సెంటర్లో ఘనంగా సోమవారం నిర్వహించారు. రాష్ట్ర ఏకైక శాశ్వత రాజధానిగా అమరావతి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న వేళ నిర్వహించిన ఈ సంబరాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. జై అమరావతి... జై జై అమరావతి అంటూ మహిళలు ముగ్గులు వేస్తూ సంతోషంగా సంబరాలలో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సంబరాలలో తాను సైతం పాల్గొని జై అమరావతి అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ .... అమరావతి రాష్ట్ర శాశ్వత రాజధాని అంటే ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని, అమరావతి అంటే ఈర్ష్య పడే వైసిపి జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులకు మాత్రం మింగుడు పడటం లేదన్నారు. అమరావతి అభివృద్ధిని ఏ విధంగానైనా అడ్డుకోవాలని కుట్ర జగన్ చేస్తున్నాడన్నారు. ఏ రాష్ట్రానికైనా రాజధాని అంటే గొప్ప ప్రదేశం అని ఎంపీ చిన్ని అన్నారు. కానీ వైసిపి జగన్ మాత్రం రాజధానిని కామెడీ పీస్ గా మారుస్తూ మావిగన్ అనే వింత కొత్త పేర్లు మాట్లాడుతున్నాడు అన్నారు. అమరావతిపై ఉన్న అక్కసుతోనే జగన్,



వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని , ఇదే వైఖరి కొనసాగిస్తే రానున్న కాలంలో వైసిపి రాష్ట్రంలో కనుమరుగు కావటం ఖాయం అన్నారు. ప్రస్తుతం లెవన్ రెడ్డిగా ఉన్న జగన్ రెడ్డి జీరో రెడ్డి కావటం తథ్యం ఉన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జరిగిన అమరావతి సంబరాల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలను ఎంపీ కేశినేని చిన్ని ఘనంగా సత్కరించి, అభినందించారు. స్థానిక పాఠశాల విద్యార్థులు సైతం జాతీయ జెండాలు చేత పట్టుకుని జై అమరావతి నినాదాలు చేశారు. డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ జాహిద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వడ్డాది నరేష్, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతాఉల్లాహ్ క్లస్టర్ ఇంచార్జ్ దనేకుల సుబ్బారావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు షేక్ నసీమా, మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ అన్సర్ , టిఎన్టియుసి మహిళ ఉపాధ్యక్షురాలు ఎర్రం శెట్టి పద్మ కుమారి, మహిళ కన్వీనర్ కసింకోట మల్లేశ్వరి, యూనిట్ ఇన్చార్జి ఎస్కే రేష్మ, మహిళా నాయకులు ఆయేషా, రేష్మ, ఐటీడీపీ అధ్యక్షులు చైతన్య, మార్కెట్ యార్డ్ కమిటీ ఉపాధ్యక్షులు పాల మాధవ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సొంగ సంజయ్ వర్మ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె కరీముల్లా, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సౌర విప్లవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

**పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సౌర విప్లవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వన్ టౌన్ ఇస్లాంపేట బిఆర్పి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఆక్సిజనీ ఇన్ఫ్రా సోలార్ సర్వీసెస్ కార్యాలయాన్ని సోమవారం ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ....సౌర శక్తితో ఉత్పత్తి అయ్యే విద్యుత్తు ను ఉపయోగించుకోవడం వల్ల విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. పెరుగుతున్న విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలనుకునే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ యోజన పథకానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రోత్సాహం అందిస్తుందన్నారు. సోలార్ ప్యానల్స్ ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని, ప్రతి ఒక్కరు పీఎం సూర్య ఘర్ యోజన పథకం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు.స్థానికంగా 'ఆక్సిజినీ ఇన్ఫ్రా సోలార్ సర్వీస్' ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ""పి.ఎం. సూర్య ఘర్""పథకం కింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు భారీ ప్రయోజనాలను అందిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా వినియోగదారులు గరిష్టంగా రూ. 78,000 వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉందనీ, ఎటువంటి ముందస్తు చెల్లింపు లేకుండానే అన్ని జాతీయ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తారన్నారు. సోలార్ సిస్టమ్ ఏర్పాటు కోసం ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం అమలకు వెసులుబాటు కల్పించినట్లు ఎంపీ తెలిపారు. సౌర విప్లవంలో భాగస్వాములు కావాలనుకునే ప్రతి ఒక్కరూ పి యం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానల్స్ ను ను ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. ఈ పథక అమలులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, సోలార్ పలకలు నెలకొల్పే చేసుకునేలా సంస్థల ఏర్పాటుకు అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్సిజని ఇన్ఫ్రా సోలార్ సర్వీసెస్ సంస్థ డైరెక్టర్ ఘంటా శరత్ బాబు, మేనేజింగ్ పార్ట నర్ షేక్ అబ్దుల్లా, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా, జిల్లా అధ్యక్షులు ఎస్.కె కరీముల్లా, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు మొహమ్మద్ అన్సర్, తెలుగు మహిళ అధ్యక్షురాలు షేక్ నసీమా, మార్కెట్ యార్డ్ కమిటీ ఉపాధ్యక్షులు పాల మాధవ, ఐ టి డి పి అధ్యక్షులు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి వల్లభనేని వంశీ.

**తాను ఏ పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజల అభ్యున్నతి కోసం రైతుల కోసం అహర్నిశలు కృషి చేసే వ్యక్తి**

**గన్నవరం, ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి** విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మిస్తున్న క్రమంలో కొన్ని ఇల్లు కోల్పోయే ప్రమాదంలో నిర్వాసితులు గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ ని కలసి విషయాన్ని తెలియజేయగా ఈరోజు విజయవాడ రూరల్ మండలం ఎమ్మార్వో ని నిర్వాసితులతో పాటు కలిసి ఈ బ్రిడ్జి నిర్మాణ దశలో ఇల్లు కోల్పోయే నిర్వాసితులకు ప్రభుత్వం తక్షణమే మూడు సెంట్లు ఇళ్లను కేటాయించవలసిందిగా స్థానిక రూరల్ ఎమ్మార్వో ని కలిసి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. అందుకు ఎమ్మార్వో స్పందిస్తూ ఎవరైతే ఇల్లుళ్ళు కోల్పోయే వాళ్ళు ఉన్నారో వారందరికీ



తప్పకుండా ఇళ్లు కేటాయించి నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు మాజీ సర్పంచ్ శీలం రంగారావు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వరరావు మరియు నిర్వాసితులు పాల్గొన్నారు.

## సాహో ఫౌండేషన్ వారిచే కుట్టు మిషన్ పంపిణీ



**ఆత్మకూరు ఏప్రిల్ 6 (వార్తాప్రభ)** నందవరం ఆదర్శ పాఠశాల నందు ఇంటర్మీడియట్ చదువుతున్న నసీమ అంజూమ్ తండ్రిని కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తన తల్లికి కుట్టు మిషన్ అందించి ఉపాధి కల్పించవలసిందిగా సాహో ఫౌండేషన్ మర్రిపాడు వారిని సంప్రదించగా సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచల నాగేశ్వరరావు స్పందించి వారి తల్లి మొబీన్ కు కుట్టుమిషన్ ను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాహో ఫౌండేషన్ సభ్యులు జొన్నా సత్యనారాయణ కయ్యావుల రమణయ్య కలిశెట్టి రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు.

**-జెజియం చర్చి పాస్టర్ జోసప్ పాల్**





**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 6( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలోని జేజి యం పార్థన మందిరం లో పాస్టర్ యం జోసప్ పాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పార్థనలు ఆదివారం తెల్లవారు జామున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఈస్టర్ పర్వదినం గురించి క్లుప్తంగా పాస్టర్ జోసప్పాల్ చేపిన మాటలు ఇవి ఈస్టర్ పండుగ క్రైస్తవులలో అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక పండుగగా భావించబడుతుంది.యేసుక్రీస్తు శిలువపై మరణించిన తర్వాత మూడవ రోజు తిరిగి బ్రతికి లేచిన సంఘటనను స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు.ఇది సాధారణంగా మార్చి చివరి లేదా ఏప్రిల్ నెలలో వచ్చే ఆదివారం రోజున జరుగుతుంది.ఈస్టర్కు ముందు వచ్చే 40 రోజుల కాలాన్ని "లెంట్" అంటారు. ఈ సమయంలో భక్తులు ఉపవాసం, ప్రార్థనలు చేసి ఆత్మశుద్ధికి ప్రాధాన్యత ఇస్తారు. ఈస్టర్కు ముందు "గుడ్ ఫ్రైడే" (శిలువ వేయబడిన రోజు) ప్రత్యేకంగా గుర్తిస్తారు.ఈస్టర్ రోజున చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. యేసు ప్రభువు పునరుత్థానం ఆనందాన్ని సూచిస్తూ భక్తులు శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు.ఈ రోజు "కొత్త జీవితం, ఆశ, విజయం" అనే భావాలను తెలియజేస్తుంది.ఇంకా, ఈస్టర్ కొత్త జీవితానికి సంకేతంగా భావిస్తారు. పిల్లలు పెద్దలు అందరూ కలిసి సందడిగా పండుగ జరుపుకుంటారు, కుటుంబ సభ్యులు కలిసి భోజనం చేయడం వంటి ఆనందకర కార్యక్రమాలు కూడాజరుపు. కుంటారు,సంక్షిప్తంగా ఈస్టర్ పండుగ మనిషికి ఆశ, విశ్వాసం, మరియు కొత్త జీవి తం ప్రారంభానికి ప్రతీకగా నిలుస్తుంది అన్ని ఈ పండుగను అందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలని జెజియం మందిరం పాస్టర్ యం. జోసప్ పాల్ తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గమే నిజమైన రాజకీయ దిక్సూచి.

**-ముళ్లపాటి ప్రసాద్ మాస్టర్.....**



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 6( వార్త ప్రభ )** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో బాబు జగజీవన్ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఎస్ సి సెల్ నాయకులు ముళ్లపాటి ప్రసాద్ మాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ముందుగా పెనుగంచిప్రోలు తూర్పు బజారు తిరుపతమ్మ ఆలయం ప్రక్కన వున్న అట్టు వంటి త్రిమూర్థులు బాబు జగజీవన్ రామ్, బి ఆర్ అంబేద్కర్, జ్యోతి రావ్ ప్యూలే విగ్రహాల కు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన్నారు, ఈ సందర్భంగా మాస్టరు మాట్లాడుతూ భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గమే నిజమైన రాజకీయ దిక్సూచి అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన అచంచల పోరాటం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానేతగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని, పేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. జయంతులు జరుపుకోవడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజానికి నిజమైన సేవ చేయవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, ముళ్లపాటి రాము,6 వార్డు మెంబరు పిడిమర్తి తులసమ్మ, తెలుగు మహిళా నాయకురా లు కోట సుధారాణి,నల్లపునేని వెంకటేశ్వర రావు, చెరువు సోసైటీ చైర్మన్ పంగా వెంకయ్య,జిల్లేపల్లి ప్రభాకర రావు, ముళ్లపాటి రమణ, పొట్ట పింజరు, రాము,ముళ్లపాటి స్వామి,గుగులోత్ రమేష్, చాట్ల రాజా,ముళ్లపాటి మహేశ్వర రావు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కూకట్‌పల్లి, ఏప్రిల్5 (వార్తాప్రభ):** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను రామకృష్ణ గణేష్ ఉత్సవ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కమిటీ అధ్యక్షుడు భార్గవ్, కార్యదర్శి నందు, ట్రెజరర్ అశ్విత్ నాయకత్వంలో సుమారు 50 మంది సభ్యులు పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పురేందర్ రెడ్డికి శాలువాతో సన్మానం చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, గణేష్, తాండవ కృష్ణ, శ్రీధర్, సుధాకర్, సంజీవరెడ్డి, ప్రసాద్, జి. నర్సింగరావు, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, ఈ. రాజేందర్, కాశీనాథ్ యాదవ్, సి.కె. రెడ్డి, అరవింద్ రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నర్సింగరావు, ప్రసాద్, శ్రీధర్ రావు, గణేష్ ఆధ్వర్యంలో భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యూత్ కమిటీ సభ్యులు, అభిమానులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండు రోజులుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శ్రమించిన స్నేహితులు, కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, పత్రికా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు కాలనీవాసులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## బీజేపీ కార్యకర్తల త్యాగాలు దేశానికి ఆదర్శం: కుమార్ యాదవ్



**కూకట్ పల్లి,ఏప్రిల్6 (వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ డివిజన్ భూదేవి హిల్స్ కాలనీలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించి, సీనియర్ నాయకులు మరియు కృషి చేసిన కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కుమార్ యాదవ్, బీజేపీ పార్టీ బలానికి మూలస్తంభం కార్యకర్తలేనని పేర్కొన్నారు. "పార్టీ అధికారంలో ఉన్నా లేక పోయినా, ఎన్నో సంవత్సరాలుగా కార్యకర్తలు నిస్వార్థంగా కృషి చేస్తూ పార్టీ ఎదుగుదలకు తమ వంతు సేవలందిస్తున్నారు. వారి త్యాగాలు నిజంగా గొప్పవే, అని ఆయన అన్నారు. దేశం కోసం ధర్మం పట్ల బీజేపీ కార్యకర్తలు ఎప్పుడూ నిబద్ధతతో ఉంటారని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ముందుండి పోరాడి దేశాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన తెలిపారు. ఈ నిబద్ధతే ప్రజలను బీజేపీ వైపు ఆకర్షిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా బీజేపీ రోజు రోజుకి బలపడుతోందని, పార్టీ విస్తరణ వేగంగా కొనసాగుతోందని కుమార్ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని, అందులో ఆల్విన్ కాలనీ డివిజన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, రామరాజు, దుర్గ ప్రసాద్, మహేందర్, పున్నా రెడ్డి, ఎత్తరి రమేష్, తిరునగరి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రజనీష్, శేఖర్, నరసింహ, శైలేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## పార్టీ బలోపేతమే లక్ష్యం లిహన్మంత్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ నూతన సభ్యులు. పార్టీ బలోపేతమే లక్ష్యం!

**● జిల్లా సెక్రటరీలుగా నియమితులైన మొహమ్మద్ జాకీర్, సంతోష్ ముదిరాజ్. ●నూతన సభ్యులను శాలువాతో సత్కరించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ● ప్రజా సమస్యలపై సమిష్టి పోరాటానికి పిలుపు.**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4, (వార్తాప్రభ)** : మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) నూతన కార్యవర్గ నియామకం తర్వాత నియోజకవర్గంలో రాజకీయ సందడి నెలకొంది. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆమోదంతో, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో ఎంపికైన సభ్యులు శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

**నేతలకు ఘన సత్కారం** ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీలుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ జాకీర్, సంతోష్ ముదిరాజ్ ను కొలన్ హన్మంత్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని, నూతన సభ్యులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.

**సంస్థాగత బలోపేతంపై చర్చ** ఈ భేటీలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం మరియు నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని హన్మంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, జగన్ ముదిరాజ్, చిన్న రాజు ముదిరాజ్, సజ్జు ఖాన్, రామ్ చందర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన...



**గుడ్లవల్లేరు: ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి** మండలంలోని వేమవరంలో జాతీయ ఉపాధి హామి పనుల్లో పాల్గొనే వేతనదారుల హాజరును సోమవారం ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ యాప్‌లో పరిశీలిస్తూ పర్యవేక్షించారు. గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించి, హాజరు నమోదు సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుడా.. నువ్వే ప్రాణదాతవు!!

**● జిడికె 1,3 ఇంక్లైన్‌లో ప్రథమ చికిత్స పోటీలు ● ప్రాణ రక్షక "సి.పి.ఆర్"పై ప్రత్యక్ష ప్రదర్శన ● ఆకట్టుకున్న ఫస్ట్ ఎయిడ్ విన్యాసాలు**




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి రామగుండం ఏరియా–1 లోని జిడికె 1,3 ఇంక్లైన్ గని వేదికగా, కార్పొరేట్ సేఫ్టీ విభాగం సారథ్యంలో 'అంతర్ ఏరియా ప్రథమ చికిత్స' పోటీలు, అవగాహన సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. గని లోపల పని చేసే ప్రతి కార్మికుడు ఆపద సమయంలో ప్రాణదాతగా మారాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, అత్యవసర ప్రాణ రక్షణ చర్యలైన సి.పి.ఆర్ నిర్వహణ, గాయపడిన వారికి చికిత్స అందించడం, క్లిష్ట పరిస్థితుల్లో క్షతగాత్రులను సురక్షితంగా ఆసుపత్రికి తరలించే విధానాలపై అద్భుతమైన ప్రదర్శనలు నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు వైద్యులు వచ్చేలోపు అందించే చిన్న సహాయమే తోటి కార్మికుడి ప్రాణాన్ని నిలబెడుతుందని, ఇలాంటి శిక్షణలు కార్మికులలో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తాయని



అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల రక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని చాటిచెప్పిన ఈ వేడుకలో, తనిఖీ బృంద సభ్యులు సాయి ప్రసాద్, డాక్టర్ ఉదయ్ కుమార్, మధు బాబులతో పాటు ఏజెంట్ ఎల్. రమేష్, మేనేజర్ సుధీర్ జక్కుల్ వార్, ఇతర రక్షణ అధికారులు, పిట్ సెక్రెటరీ శ్రీనివాస్ పాల్గొని కార్మికులకు దిశానిర్దేశం చేశారు. పదిమంది ప్రాణాలు కాపాడే నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే ఈ పోటీల అసలు లక్ష్యమని పేర్కొంటూ, గని ఉద్యోగులందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా భాగస్వాములై విజయవంతం చేశారు.

# పేదలకు అండగా వివేకానంద్

## రెండు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ!

**● ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పూచీకత్తు పత్రం అందజేత. ● వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ఆర్థిక సాయం. ● ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ శ్రేణులు.**




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6, (వార్తాప్రభ)** : నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకు వైద్య సహాయం అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముందుంటున్నారు. ఆయన ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రెండు లక్షల రూపాయల విలువ గల పూచీకత్తు పత్రాన్ని లబ్ధిదారులకు అందజేశారు.

**అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులు** ఆర్థిక స్తోమత లేక వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న బాధితులకు ఈ సాయం కొండంత అండగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ చొరవను లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కొనియాడారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్దిరాములు, గంధం సుధాకర్ గౌడ్, బచ్చ జ్ఞానేశ్వర్, పోగు సమ్మయ్య నేత, కాలే గణేష్, నరేందర్ రెడ్డి, ఎల్లాగౌడ్, అరుణ రెడ్డి, నదీమ్ రాయ్, బాలమల్లేష్, చంద్రశేఖర్ రెడ్డి, బలరాం, జయం చారి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో జీహెచ్‌ఎంసీ తనిఖీలు: 9 షాపుల సీజ్!

**హెచ్ఏఎల్ కాలనీలో ట్రేడ్ లైసెన్స్‌లపై అధికారుల ప్రత్యేక తనిఖీలు. లైసెన్స్ లేని దుకాణాలకు రూ. 27,000 జరిమానా. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.**



**గాజులరామారం, ఏప్రిల్ 6, (వార్తాప్రభ)** :గాజులరామారం సర్కిల్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో సోమవారం జీహెచ్ఎంసీ అధికారులు ట్రేడ్ లైసెన్స్ లపై ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. వ్యాపార సంస్థలు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలనే నిబంధనపై ఈ తనిఖీలు చేపట్టారు.

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు** ఈ తనిఖీల్లో భాగంగా ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న 9 దుకాణాలను అధికారులు గుర్తించి వెంటనే సీజ్ చేశారు. నిబంధనలు పాటించని సదరు యజమానుల నుండి రూ. 27,000 జరిమానా వసూలు చేశారు. ప్రతి వ్యాపారి ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్స్ కలిగి ఉండాలని, లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ఆరోగ్యకరమైన పోటీ - అభ్యుదయానికి బాట!!




పోటీ ఉండాలి ప్రతి అడుగులో
నీలోని నిప్పును రగిలించేందుకు..
కానీ ఆ నిప్పు పగగా మారకూడదు
ఎదుటివారి బతుకును దహించేందుకు!!
ప్రగతికి అసలైన నిర్వచనం
పక్కవారిని పడదోయడం కాదు..
నీ గమ్యాన్ని నువ్వు చేరుకోవడమే
అంతే కానీ ఇతరుల వినాశనం కాదు!!
అసూయ అనే ముల్లు గుచ్చుకుంటే
అది నిన్నూ గాయపరుస్తుంది..
ద్వేషం అనే మంట చెలరేగితే
నీ శాంతిని సైతం బూడిద చేస్తుంది!!
ఎదుటివారి గెలుపును చూసి
స్ఫూర్తిని పొందు, నేర్చుకో..
వారి పతనాన్ని కోరుకుంటే
నీ పతనం మొదలైనట్టే లెక్కించుకో!!
విలువల కంచె దాటని పరుగు
విజయానికి ఇస్తుంది అసలైన వెలుగు..
పగతో నిండిన నీ ప్రయాణం
చేర్చుతుంది నిన్ను ప్రమాదపు అంచుకు!!
స్వచ్ఛమైన పోటీతో రాణించు
నీ ప్రతిభకు మెరుగులు దిద్దుకో..
సాటి మనిషిని ప్రేమతో చూస్తూ
శిఖరాగ్రాన నిలిచి గెలుపును చాటుకో!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

## ఆర్టిఐ అంటే పారదర్శక పాలన : డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు





**హైదరాబాద్ :ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు, మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్లు పివి శ్రీనివాస్, మొహసిన పర్వీన్,దేశాల భూపాల్, తెలుగు, తమిళ్ హీరో కిరణ్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారానే పారదర్శక పాలన అందుతుందని అధికారులు జవాబుదారీతనంగా వెళ్లాలని తద్వారా దేశంలో అవినీతి నిర్మూలించబడుతుందని డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శక కోరుకునే విధంగా చాలా రోజులుగా అన్ని రకాల కమిషన్లు తెలంగాణ రాష్ట్రంలో లేనందువలన ప్రజలు ఇబ్బందులకు గురయినారని ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే అన్ని కమిషన్లు ఏర్పాటు చేయడం కమిషన్లు ఏర్పాటు చేయడం పారదర్శక పాలన నిదర్శనమని అన్నారు. ఆర్టిఐ పట్ల అవగాహన చాలా తక్కువగా ఉన్నందున విద్యావంతులు ఉద్యోగస్తులు మీడియా ఎన్జీవో సంస్థలు ప్రజలకు అవగాహన పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఆర్టిఐ ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో కమిషన్ల పాత్ర ముఖ్యమైనదని కమిషనర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే సమాచార హక్కు చట్టం గూర్చి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.పివి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక మంది త్యాగాల ఫలితంగానే సమాచార హక్కు చట్టం ఏర్పడిందని తెలిపారు. సమాచార హక్కు చట్టం అమలులో అధికారులు పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జిల్లాలకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. భూపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయలేకపోవడం వల్ల దాదాపు 18 వేల కేసులు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని సమాచార చట్టాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. పది నెలల్లోనే అనేక జిల్లాలలో కమిషన్ పర్యటించి పెండింగ్ కేసులను పరిష్కరించామని వివరించారు. మొహసిన పర్వీన్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో ఉన్న లోపాలే సమాచార హక్కు చట్టంలో ఉన్నాయన్నారు. చట్టంలో మార్పులు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొంతమంది ఉద్యోగులకు చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల సరైన సమాచారాన్ని అందించలేకపోవడం వల్ల ప్రజలకు చట్టాలపై నమ్మకం పోతుందన్నారు. చట్టాలలో సంస్కరణలు చేయాలన్నారు.సినీ హీరో కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం వజ్రాయుధం లాంటిదని అన్నారు. 2005 లో వచ్చిన ఈ చట్టంతో ప్రజలకు నేటికి సరైన సమాచారం ప్రభుత్వ అధికారుల నుంచి రాకపోవడం దురదృష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు గోపినాదన్ కట్టెకోల, జాతీయ కార్యదర్శి తోట శ్రీనివాస్, జాతీయ సహాయ కార్యదర్శి వంగల వివేకానందు, రాష్ట్ర కన్వీనర్ కిఫాయాత్,అధికార ప్రతినిధి కాశీ సతీష్ కుమార్, కో కన్వీనర్ గడప కృష్ణ, రాష్ట్ర కోఆర్డినేటర్ కొంగటి రాజకుమార్, ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్,కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, కార్యదర్శి కండె సాగర్, కేడల ప్రసాద్, రమేష్,స్వప్న, కార్తీక్ రెడ్డి, శివకుమార్, చిలుక నారాయణ, ఠాకూర్ విజయ్ రామ్ సింగ్, కేయం రఫీక్ అలీ, సోమవారం రవి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కోర్టు వినూత్న శిక్ష!!

**మందుబాబులకు సామాజిక బుద్ధి**
**జరిమానాతో పాటు అనాథలకు సేవ**
**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**
**ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరచగా, కోర్టు వారికి వినూత్న శిక్షను ఖరారు చేసింది. ఇందులో ఎనిమిది మందికి 16,000 రూపాయల జరిమానా విధించగా, రెండోసారి పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు 2,000 రూపాయల ఫైన్‌తో పాటు కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా అనాథాశ్రమ అవసరాలకు వస్తువులను పంపిణీ చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ ఉత్తర్వుల మేరకు అమ్మ పరివార్ అనాథాశ్రమంలో సిఐ రాజేశ్వరరావు సమక్షంలో సదరు వ్యక్తులు 75 కిలోల బియ్యం, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శిక్షలు కేవలం జరిమానాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను పెంచేలా ఉండాలని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కార్పొరేటర్ శ్రావణి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి** సుజాతనగర్,కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ 21 వ డివిజన్ పరిధి సుందరయ్యనగర్ కాలనీ లోని అంగన్వాడీ సెంటర్ ను కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి సోమవారం పరిశీలించారు, సెంటర్ కు వచ్చే బాలింతలు, గర్భిణి స్త్రీల వివరాలు మరియు వారికి ఇస్తున్న పోషకాహార టీచర్ను వివరాలు అడిగి తెలుసుకొని రిజిస్టర్లు పరిశీలించారు అనంతరం కార్పొరేటర్ శ్రావణి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో ఉన్న పిల్లలకు విద్య బోధిస్తున్న తీరును వారికి ఇస్తున్న పౌష్టికాహారం వివరాలు తీసుకొని వారికి సకాలంలో అందించాలని అన్నారు . 13 నుండి 18 సవత్సరాల మధ్యలో వయసు ఉన్న యువతులకు చిక్కిలు అందజేశామని అంగన్వాడి సెంటర్ ఏర్పాటు అయిన దగ్గర నుండి అద్దె ఇంట్లో చాలీ చాలని గదిలోనే నిర్వహిస్తున్నాం అని వారు కార్పొరేటర్ దృష్టికి తీసుకొని వచ్చారు అని తెలిపారు స్పందించిన కార్పొరేటర్ ఉన్న అధికారులతో మాట్లాడి పక్కా భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని అంగన్వాడీ సిబ్బందికి హామీ ఇచ్చారు.

## వైద్య రంగంలో ఆధునిక మార్పులు

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు**



**మల్కాజిగిరి :ఏప్రిల్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి** స్వస్థ భరత్ , క్యాన్సర్ ముక్త భారత్ ద్వారా ప్రజలు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య భారత్ గా మారుదామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు పిలుపునిచ్చారు. మేకిన్ ఇండియా ఉత్పత్తులతో వైద్య రంగంలో ఆధునిక మార్పులు చోటు చేసుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా దంత వైద్య సేవ లు కూడా అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆనందబాగ్ లోని సన్ డెంటల్, రేనోవా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రామచంద్ర రావు ప్రారంభించారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన శిబిరంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు స్వయంగా రక్త పోటు పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా దంత పరీక్షలు నిర్వహించే ఆధునిక పరికరాన్ని ప్రారంభించారు. దంతాల సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు వైద్య రంగం లో వచ్చిన మార్పులకు అనుగుణంగా చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సన్ డెంటల్ కేర్ వైద్యులు డాక్టర్ ప్రభాకర రావు, డాక్టర్ శకుంతల సౌజన్య, మాజీ కార్పొరేటర్ శ్రవణ్ , రాంబాబు, వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడా దినోత్సవం



**కృత్తివెన్ను,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 6న అంతర్జాతీయ అభివృద్ధి మరియు శాంతి క్రీడా దినోత్సవం పాటిస్తారని 2013 ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 6న ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రకటించిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్యప్రకాష్ అన్నారు .పాఠశాల అసెంబ్లీ సమావేశంలో పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ 1896 జరిగిన మొదటి ఆధునిక ఒలంపిక్ క్రీడల ప్రారంభోత్సవానికి గుర్తుగా ఈ దినాన్ని జరుపుకుంటారని క్రీడల ద్వారా సమాజంలో సానుకూల మార్పు శాంతి ఐక్యత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని వివిధ సాంస్కృతుల ప్రజలను ఏకం చేయడంలో క్రీడలకున్న శాశ్వతమైన ప్రపంచ శక్తికి ప్రత్యేకంగా నిలుస్తుందని శాంతి సామాజిక సమ్మేళనం సమానత్వం మరియు సుస్థిర అభివృద్ధి ప్రోత్సహించే సార్వత్రిక భాషగా క్రీడలకున్న ముఖ్యమైన పాత్రను ఈరోజు తెలియజేస్తుందని, అదేవిధంగా ఆరోగ్యం విద్య లింగ సమానత్వం మరియు అసమానతల తగ్గింపునకు కూడా దోహదపడతాయని సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీకృష్ణ ప్రభ త్రివేణి రేఖ దుర్గా జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భాజపా జెండా ఆవిష్కరించినచిలుకూరి రాంకుమార్



**రౌతులపూడి,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం బలరామపురం గ్రామంలో భాజపా కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను చిలుకూరి రామ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ములగపూడి, రౌతులపూడి, లచ్చిరెడ్డిపాలెం పలు గ్రామలలో 47వ ఆవిర్భావ బిజెపి పార్టీ దినోత్సవ సందర్భంగా పార్టీ జండాలను బిజెపి జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రాకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. రౌతులపూడి మండలంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు లవుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజా ప్రతినిధులు అవ్వాలని ఆ విధంగా పార్టీ అభివృద్ధికి బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి ఏర్పడి 47 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా పూర్వ అధ్యక్షులు చిట్రా పాపారావు, యనుముల రాజా, తంతపురెడ్డి మాణిక్యం, కొరుప్రోలు ఏసు, చింతకాయల గణేష్,అడిగర్ల రవి, దాసరి వీరబాబు,గొర్లి కోటీశ్వరరావు, అప్పలనాయుడు, వనంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరంలో అదనపు కోర్టు ఏర్పాటుకు స్థల పరిశీలన చేయండి

**-జిల్లా జడ్జిని కలిసిన మైలవరం న్యాయవాదులు**



**మైలవరం,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** మైలవరంలో అదనపు కోర్టు ఏర్పాటు కు స్థల పరిశీలన విషయమై మైలవరం బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు మచిలీపట్నంలో సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి ని కలిశారు. గతంలో పలుచోట్ల కోర్టు నిర్మాణానికి స్థల పరిశీలన చేశారని, నిర్మాణం జరగలేదని న్యాయమూర్తి గోపి కి వివరించారు. మైలవరం పట్టణంలోని తిరువూరు రోడ్ పక్కన ఎన్ఎస్పి కాలనీకి చెందిన స్థలంలో అదనపు కోర్టు నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని ఈ సందర్భంగా జిల్లా జడ్జికి విజ్ఞప్తి చేశారు. జిల్లా జడ్జిని కలిసిన వారిలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి. సాంబ శివరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మాదు ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది కె ఎస్ ఎస్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# జాతీయ తాజా టమాటా దినోత్సవం



**పోడూరు,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** టమాటాలలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి మరియు ఇవి క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని హెచ్ యం సూర్య కుమార్ అన్నారు. పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ యం కొల్లాబత్తుల సూర్య కుమార్ పర్యవేక్షణలో సోమవారం 'జాతీయ తాజా టమాటా దినోత్సవం' నిర్వహించారు. టమాటా పండ్లను ప్రదర్శించి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఇటీవల జర్నల్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ ఫుడ్ కెమిస్ట్రీ'లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం టమాటాలలో లైకోపీన్ అనే క్యాన్సర్ నిరోధక యాంటీఆక్సిడెంట్ ఉంటుందని,ఇది వండినప్పుడు ఎక్కువగా విడుదలవుతుందని పేర్కొనడం జరిగిందని, కాబట్టి ఆహారంలో టమాటాలను తీసుకోవడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమం లో కడలి వెంకటేశ్వరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ





**గుంటూరు,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** భగవాన్ మహావీర్ 2624 వ జన్మదిన సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నవి. 108 భగవాన్ మహావీర్ గ్రూపు గుంటూరు "108 బి.ఎం.జి." (ధార్మిక । దానధర్మం । సేవ । జీవదయా) సంస్థ మరియు వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ వారి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సీతమ్మ కాలనీ నందు నివసిస్తున్న నిరుపేదలకు 108 కిరాణా కిట్స్ (నిత్యవసర సరుకులు), దుస్తులు మరియు అల్పాహారం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఏటుకూరు నందు గల అభినందన ఆశ్రమం లో నివసిస్తున్న పిల్లలకు స్పోర్ట్స్ కిట్స్ మరియు స్నాక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ బి.ఎం.జి. సంస్థ వారు మహావీర్ జయంతి సందర్భంగా పేదలకు అన్నదానం, కిరాణా సరుకులు, దుస్తులు, స్పోర్ట్స్ కిట్స్ మరియు పేద ప్రజలకు తీర్థయాత్రల సుదర్శన వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందదాయకం అని అన్నారు. బి.ఎం.జి. సంస్థ సభ్యులైన కమలేష్ కుమార్ మాట్లాడుతూ భగవాన్ మహావీర్ (మహావీర్ జన్మ కల్యాణక్) జైనమత స్థాపకుడు, 24వ తీర్థంకరుడైన వర్ధమాన మహావీరుడు. అహింస, సత్యం, అపరిగ్రహ (ఆశ లేకపోవడం) వంటి బోధనలను స్మరించుకుంటూ జైనులు ఈ రోజున ప్రార్థనలు, ఊరేగింపులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కోనంకి మురళీకృష్ణ యాదవ్, బాల హనుమాన్, గురు సాయి, భరత్, సీతమ్మ కాలనీ ఇంచార్జ్ రామారావు, అభినందన ఆశ్రమం నిర్వాహకులు కట్ట నిర్మల్ కుమార్ మరియు బి ఎం జి సభ్యులు దీపక్ ముథా, వినోద్ కంకరియ, బంటు తలేవత్, పప్పుభై సలేచ తదితరులు పాల్గొన్నారు.

# మానవీయత చాటుకున్న జనసేన నేత రాయపూడి..

- ప్రత్యేక పిల్లల మధ్య రాయపూడి దంపతుల వివాహ వార్షికోత్సవం.





**అవనిగడ్డ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నవారు విలాసాలకు పోకుండా, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచినప్పుడే ఆ వేడుకలకు నిజమైన సార్థకత లభిస్తుందని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు దంపతులు నిరూపించారు. తమ 35వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన తన సతీమణితో కలిసి అవనిగడ్డలోని మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులతో సమయాన్ని గడిపి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

**విద్యార్థులతో కేక్ కటింగ్.. ఆపై సహపంక్తి భోజనం..** సోమవారం అవనిగడ్డ 8వ వార్డులోని ప్రత్యేక పాఠశాలను సందర్శించిన రాయపూడి దంపతులు, విద్యార్థుల కేరింతల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం చిన్నారులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేసి, వారితో ముచ్చటించారు. పిల్లల అవసరాలను, పాఠశాల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.

**మీ సేవలకు వందనం... సిబ్బందికి ఘన సత్కారం..** ఈ సందర్భంగా ప్రత్యేక పిల్లలకు సేవలందిస్తున్న ఉపాధ్యాయులను, సిబ్బందిని రాయపూడి దంపతులు ఘనంగా సత్కరించారు. అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, పిల్లలకు ఫిజియోథెరపీ అందిస్తున్న వైద్యుడిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ప్రత్యేక పిల్లలకు మనం ఇచ్చే అతిపెద్ద కానుక మానసిక ధైర్యం. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి శుభకార్యాలను వీరి మధ్య జరుపుకోవడం వల్ల వారికి సమాజంపై నమ్మకం పెరుగుతుంది. ప్రతి దాతా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి." అని రాయపూడి దంపతులు ఆకాంక్షించారు

**జ్ఞాపకంగా మొక్కలు నాటిన దంపతులు..** తమ 35 ఏళ్ల వైవాహిక బంధానికి గుర్తుగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మామిడి మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు మానవీయ విలువలను చాటిచెప్పిన ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రావు మిత్రులు, జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాళ్?నారు.

# కాకినాడ ఆర్టీసీ బస్టాండు వద్ద గల రైతుబజారును పరిరక్షించాలి

- రైతుల ఉపాధిని, వినియోగదారుల సంక్షేమాన్ని కాపాడాలి
- రైతుల పైన,ఎస్టేట్ అధికారుల పైన దౌర్జన్యాలు చేస్తూ,బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న మాకిరెడ్డి భాస్కర్ గణేష్ ను అరెస్టు చేయాలి
- కలెక్టరేట్ వద్ద ఏఐకేఎంఎస్, ఐఎఫ్టియు ధర్నా



**కాకినాడ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** కాకినాడ కలెక్టరేట్ వద్ద సోమవారం ఉదయం అఖిల భారత రైతు - కూలి సంఘం (ఏఐకేఎంఎస్) భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల రైతు బజార్ రైతులు, వినియోగదారులు ధర్నా చేశారు. రైతు బజారును పరిరక్షించాలని, 200 మంది రైతుల ఉపాధిని కాపాడాలని, వినియోగదారుల సంక్షేమాన్ని పరిరక్షించాలని, రైతు బజార్ స్థలాన్ని ఆక్రమించిన మాకిరెడ్డి భాస్కర్ గణేష్, తదితరులపై చర్యలు తీసుకోవాలని, రైతు బజార్ స్థలాన్ని సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని డిమాండు చేస్తూ ఈ ధర్నా చేశారు. ధర్నా అనంతరం కలెక్టరేట్లో డిఆర్ఓకి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 93 కులాల బీసీ ఐక్యవేదిక పేరుతో మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని, రైతుల పైన, రైతు బజార్ అధికారుల పైన తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారని విమర్శించారు. మాకిరెడ్డి భాస్కర్ గణేష్ తదితరులు రైతు బజార్ స్థలాన్ని ఆక్రమించి రైతుబజారుపైనే తప్పుడు ఆరోపణలు సాగిస్తున్నారని విమర్శించారు. 2014లో మాకిరెడ్డి భాస్కర్ గణేష్ ఎస్టేట్ అధికారులను ఆఫీసులో నిర్బంధించి తాళం వేసాడని, ఆచర్య కారణంగా భాస్కర్ గణేష్ కు గౌరవ కోర్టు వారు ఫైన్ వేసారని, ఆ తర్వాత రైతులపై సాగించిన దౌర్జన్యాలకు టూ టౌన్ పోలీసులు ఆయనను అరెస్టు చేసి, క్షమాపణ కోరడంతో వదిలిపెట్టారని వెంకటేశ్వర్లు గుర్తు చేశారు. రైతు బజార్ను ఆనుకొని ఉన్న తన స్థలానికి డిమాండు పెంచుకోవడానికి రైతు బజార్ పై తప్పుడు ఆరోపణలు చేసి, దాన్ని ఇక్కడి నుంచి లేపేయడానికి కుట్రలు సాగిస్తున్నాడని విమర్శించారు. జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మార్కెటింగ్ అధికారులు రైతు బజారును సర్వే చేయించి, ఆక్రమణలు తొలగించాలని, రైతుల పైన, రైతు బజార్ అధికారుల పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ, దౌర్జన్యాలకు పాల్పడుతున్న భాస్కర్ గణేష్ పై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు జి.బాలరాజు, ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి జి. ఆదినారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ రఘువులు, రైతు నాయకులు కే కనకారావు, కె. వీర్రాజు, ఏళ్ల సత్తిబాబు, కూరకాకుల కొండరాజు, బొజ్జ మాణిక్యం, పుల్లా రాఘవ, కర్రి ముత్తారావు, షేక్ అమీనా బిబి తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు.

# "ఇందిరమ్మ" దరఖాస్తుదారులకు అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లు

- ఆ జాబితాలోని అర్హులకు కేటాయింపు
- ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల కోసం అపార్ట్‌మెంట్లు నిర్మించనున్న ప్రభుత్వం
- స్థలాలు లేని పేదలకు ఇక్కడే కేటాయింపులు



బహుళ అంతస్థుల భవనాల నిర్మాణానికి ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు అనువుగా ఉన్నాయో గుర్తించాలని కలెక్టర్లకు ఆదేశాలు హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో స్థలాల లభ్యత ఉన్నచోట ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల కోసం స్టిల్ట్+9, స్టిల్ట్+5, జీ+3 అంతస్థుల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించాలని హౌసింగ్? శాఖ ప్రణాళికలు రూపొందించింది. ఎకరానికి స్టిల్ట్+9 అంతస్థుల్లో 200-220 ఫ్లాట్‌లు, స్టిల్ట్+5 అంతస్థుల్లో 150-200, జీం3 విధానంలో 120-150 ఫ్లాట్‌లు నిర్మించి ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఇందుకు సుమారు 415-500 చదరపు అడుగుల మధ్యలో రెండు పడకల గదుల ఇళ్లు ఉండేలా ఆకృతులను రూపొందించనున్నారు. ఇప్పటికే హైదరాబాద్ పరిధిలో 5 మురికి వాడలను, వాంబే, ఈడబ్ల్యూఎస్ పథకాల కింద నిర్మించి శిథిలావస్థకు చేరిన మరో 12 కాలనీలను గుర్తించారు.

**గ్రౌండ్ ఫ్లోర్‌లో గదులు ఉండవు..** మేడ్చల్ జిల్లాలో 28 ప్రాంతాల్లో సర్కారు స్థలాలను గుర్తించారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఇక్రిశాట్ వద్ద 5 ఎకరాలు, మార్బ నగర్‌లో ఆరు ఎకరాలు, లక్డారంలో 130 ఎకరాల్లో బహుళ అంతస్థుల భవనాలు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చింది. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్‌లలో కూడా ఇదే తరహాలో ఇళ్లను నిర్మించి, పేదలకు ఇవ్వాలని భావిస్తోంది. ఈ స్టిల్ట్ పద్ధతిలో నిర్మించే బహుళ అంతస్థుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌లో గదులు ఉండవు. ఇక్కడ వాహనాల పార్కింగ్, వాణిజ్య సముదాయాల గదులను నిర్మిస్తారు. జీం3 విధానంలో మాత్రం గ్రౌండ్ ఫ్లోర్‌లో గదులను నిర్మించి ఇస్తారు.

**ఎల్-2 జాబితాకు కేటాయింపులు ఇలా..** రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 77.68 లక్షల దరఖాస్తులు వచ్చాయి. చాలా వరకు ఇళ్లకు అర్హత ఉండి, స్థలాలు లేని దరఖాస్తుదారులు 2.14 లక్షల మంది ఉన్నారు. ప్రస్తుతం స్థలాలు ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లను కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షలను మంజూరు చేస్తోంది. ఇప్పుడు ఎల్-2 జాబితాలోని పేదల కోసం అపార్ట్‌మెంట్‌లు కట్టి, ఫ్లాట్‌లను కేటాయించనుంది. శిథిలావస్థకు చేరిన కాలనీల్లోని వారికి కూడా అవకాశం ఇవ్వనుంది. ప్రస్తుతం బహుళ అంతస్థుల భవనాలకు ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు అనువుగా ఉన్నాయో గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు సూచించింది.

**ఇళ్ల కేటాయింపునకు 20 ప్రాంతాలు గుర్తింపు..** నగరంలో పేదల గల్లీల్లో సర్కారు ఇందిరమ్మ ఫ్లాట్లు నిర్మాణం చేపట్టనుంది. గతంలో కేటాయించిన వాంబే, ఈడబ్ల్యూఎస్? ఇళ్ల సముదాయాల్లో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను కూలగొట్టి అక్కడ జీప్లస్+3 పద్ధతిలో నిర్మిస్తారు. అక్కడ ఎవరెవరు అర్హులుగా ఉన్నారనేది గుర్తించి ఇళ్లను కేటాయిస్తారు. దాదాపు నగరంలోని హౌసింగ్ బోర్డు, రెవెన్యూ అధికారులు 20 ప్రాంతాలను గుర్తించారు. అక్కడ ప్రస్తుతం మూడు వేల మంది నివాసం ఉంటున్నారు. జీ ప్లస్+3 భవనాలను నిర్మించి 9 వేల మందికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోనున్నారు. అంతేకాదు ఈ పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా హౌసింగ్ బోర్డు నుంచి ప్రాజెక్టు డైరెక్టర్‌గా అశోక్ చక్రవర్తిని నియమించారు. హైదరాబాద్‌లోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆయనే పర్యవేక్షిస్తారు. ఆ ఫ్లాట్లు విశాలంగా ఉండేలా డిజైన్లను తయారు చేశారు. ఓల్డ్ పాటిగడ్డ, బండ్లగూడ, మాంగార్ బస్తీ, అఫ్జల్‌సాగర్‌లలో అర్హులతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు.

**గృహప్రవేశాలకు సిద్ధమైన ఇందిరమ్మ ఇళ్లు..** మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన వారికి గృహప్రవేశాలకు రంగం సిద్ధమైంది. వీరంతా ఏప్రిల్, మే, జూన్ నెలల్లో నూతన గృహాల్లోకి అడుగుపెట్టే విధంగా గృహనిర్మాణ శాఖ ఏర్పాట్లు ముగిశాయి. ఏప్రిల్ 1వ తేదీన 4,100 మంది ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లలోకి వెళ్లే విధంగా ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికీ రాష్ట్రంలో ఉగాది కంటే ముందుగానే 9676 మంది, పండగ రోజు మరో 900 మంది నూతన ఇళ్లలోకి అడుగు పెట్టారు. ఈ నెల చివరి నాటికి మొత్తం 33 వేల మంది లబ్ధిదారులు నూతన ఇళ్లలోకి మారనున్నారు. మే ఆఖరిలోగా 60 వేలకు చేరుకునే విధంగా ప్లాన్ చేసి ఆ తర్వాత మరో 40 వేల ఇళ్లను జూన్‌లో మంజూరు చేయడానికి నిర్ణయించారు.



**-ఇస్కా రాజేష్ బాబు , సీనియర్ జర్నలిస్ట్**
**93973 99298**

# బోడే రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు ఇస్తున్నాం

- కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీ సమస్యలు పరిష్కరించాలి
- బీసీ నేత దొక్కు రాంబాబు యాదవ్ ప్రకటన







**గుడివాడ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరు రోడ్, కృష్ణ మందిరంలో బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ చేసే అమర నిరాహార దీక్షకు మద్దతుని ఇస్తామనీ బిసి సీనియర్ నాయకులు దొక్కు రాంబాబు యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గుడివాడ బీసీ సంఘం నేతలు, గుడివాడ నియోజకవర్గ బీసీవై పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్దతు ప్రకటించారు. బీసీల కోసం బీసీవై పార్టీ తరఫున బోడే రామచంద్ర యాదవ్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు పూర్తి మద్దతిస్తామని కృష్ణాజిల్లాలోని అన్ని నియోజకవర్గ బీసీవై పార్టీ నాయకులు బీసీ సంఘాలు కి అయిదు డిమాండ్లు నెరవేరే వరకు నాయకుడు బోడె రామచంద్ర యాదవ్ చేసేటువంటి అమర నిరాహార దీక్షకు పూర్తి మద్దతు ఇస్తానంటున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే బోడే రామచంద్ర కు మద్దతుగా ప్రాణ త్యాగానికైనా సిద్ధపడతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ గుడివాడ నియోజకవర్గం యూత్ కన్వీనర్ బోయిన భిక్షం యాదవ్, ఆంధ్రప్రదేశ్ బీసీ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ దారం నాగరాణి,పామర్రు నియోజకవర్గ బీసీవై యూత్ కన్వీనర్ బాబి, బీసీ నాయకులు మెరుగుమాల సతీష్, బొమ్మన బోయిన బాలాజీ, కందుల నాగరాజు, లోయ రాజేష్, లోయ వెంకటేశ్వరరావు, ఆర్ వి ఎల్ నరసింహారావు, గొరిపర్తి మురళి, పాల్గొని రామచంద్ర యాదవ్ గారు బీసీల కోసం చేసే ధర్మదీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు బీసీ సంఘీయులను కోరారు.

# 66 మందికి రూ.30.73 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

● అనారోగ్య బాధితులకు అండగా సీఎం సహాయ నిధి ● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 66 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.30.73 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు చందమామ వాసు, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కె గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, గరికపాటి సూర్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు ఖండవల్లి శ్రీనివాసరావు, నారపురెడ్డి బలరాం,వళ్ళు అర్జునరావు, అన్యం శ్రీరామ్, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, కాటే సుబ్రహ్మణ్యం, పలివెల రాజు,కూటమి పార్టీ నాయకులు లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి..

● "బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్" సమావేశంలో ● సివైఎఫ్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు



**కాకినాడ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు జరుగుతున్నాయని ఇలాంటి సందర్భాలలో మధ్యకాలంలో దేశ ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఒక కేసు తీర్పును ఆధారంగా చేసుకుని కొంతమంది క్రైస్తవ వ్యతిరేక శక్తులు సమాజంలో అలజడి సృష్టిస్తున్నాయని సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు ఆరోపించారు. సోమవారం కాకినాడ రూరల్ ఎఫ్.సి.ఐ కాలనీ లో ఉన్న ఇంటర్నేషనల్ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ మూర్తి రాజు అధ్యక్షతన సివైఎఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మూర్తి రాజు మీడియాతో మాట్లాడుతూ ఈ దేశంలో క్రైస్తవ మిషనరీలు అనేక త్యాగాలు చేసి లక్షల కోట్లు విలువ చేసే భూములను దానం చేసి కుల మతాలకు అతీతంగా ఉచిత వైద్యాన్ని ,చదువును అందించారన్నారు. ఆ రోజుల్లో ఆ మిషనరీలు కులాన్ని ఏ మతాన్ని టార్గెట్ చేయకుండా అనేక మందికి సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. అందుకే ప్రజలు దీనికి ఆకర్షితులే కులమతాలకతీతంగా క్రైస్తవ సమాజంలోకి మారారని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో అస్పృశ్యతకు గురై అనేక అవమానాలు పొందుతున్న దళితలను క్రైస్తవ మిషనరీలు హక్కున చేర్చుకుని వారికి వైద్యాన్ని అందించి, చదువు నేర్పించారన్నారు. అందుకే నేడు ప్రధానంగా దళితులు అందరూ క్రీస్తు మార్గాన్ని అనుసరించడానికి ప్రధాన కారణమైయినదన్నారు. అందుకే మతతత్వ పెద్దలు, నాయకులు దళితులను విభజిస్తున్నారని ఆరోపించారు. సివైఎఫ్ సభ్యులు ప్రపంచ శాంతి కొరకు, దేశంలోనూ రాష్ట్రంలోనూ నెలకొన్న అనే విషయాలపై సమాధానం కొరకూ ప్రార్ధనలు చేసామన్నారు. సివైఎఫ్ లీగల్ అడ్వైజర్ ప్రముఖ న్యాయవాది డేవిడ్ శ్యామ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును చాలామంది మతతత్వ వాదులు ఆసరాగా తీసుకుని విస్తృత ప్రచారం చేశారన్నారు. ఒక వ్యక్తి మతం మారినంత మాత్రాన అతని సోషల్ స్టేటస్ మారదని నాయకులు గుర్తించాలని తెలిపారు. అనేక రంగాలలో ఎంత ఎదిగిన దళితలు వివక్ష మాత్రం పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమావేశంలో ట్రెజరర్ ఉషారాణి, సివైఎఫ్ నేషనల్ కోఆర్డినేటర్ జాన్ విక్లిఫ్, జిల్లా అధ్యక్షుడు మాసా సుధీర్ సన్నీ,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మచ్చా బుజ్జి బాబు, విజయ్ భాస్కర్, పెయ్యల నాని బాబు, రాజాల ప్రవీణ్, అకాను ఏసుదాసు,వారా వినోద్, వల్లూరి నానాజీ, తెలుగు రవి, చైతన్య, నిఖిల్, చినరాజు,రవి,శాలిని, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు





**గుడివాడ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ కార్యాలయం నందు అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి వారీ అధ్వర్యంలో భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంస్థ సభ్యులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ అతని యొక్క గుణగణములు ధైర్య సాహసాలు మరియు ఆయన జీవిత విశేషాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కృష్ణా జిల్లా మానవతా సంస్థ కోశాధికారి గోపి రెడ్డి, మానవతా సంస్థ వైస్ ప్రెసిడెంట్ రామ కృష్ణ, జాయింట్ సెక్రెటరీ చలువది వెంకట మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు సామి రామ్మోహన్రావు, వీర లక్ష్మయ్య, వేణు గోపాలస్వామి గుడి మాజీ చైర్మన్ దుడ్డు చిన్న, మరడాని వెంకటేశ్వర రావు, తిరుపాళ్ల గుప్తా, పుట్టి సతీష్ తదితర సభ్యులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

**వెయిట్‌లిఫ్టర్ అజయ్ దేవగన్‌కు ఏవైవి ట్రస్ట్ ఆర్థిక సాయం.. :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నెహ్రూ చౌక్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో.. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వెయిట్‌లిఫ్టర్ ముద్ద అజయ్ దేవగన్‌కు ఏవైవీ ట్రస్ట్ ఛైర్మన్ అగస్తి ఏదు వంశీ రూ. 10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చేకూరి జగన్మోహన రావు, పిన్నమనేని బాబ్జీ, 1టౌన్ పట్టణ సి.ఐ. శ్రీనివాస్, పంద్రాజు సాంబయ్య, కొల్లూరి బసవ మాదిగ, అట్లూరి శశి, దొండపాటి మహేష్, వేసపోగు ఇమ్మానియేల్, లోయ విజయ్, సూరపనేని వంశీ, తాళ్లూరి ప్రశాంత్, గూడూరు సురేంద్ర, వేసుపోగు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థిని కి పెడన నియోజకవర్గం యాదవ యువత వితరణ



**పెడన,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** ఆర్థిక ఇబ్బందులతో చదువుకుంటున్న విద్యార్థిని ని పెడన నియోజకవర్గం యాదవ యువత ఆదుకుంది.చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన డొక్కు లక్ష్మీ ప్రియాంక బి.టెక్ సి ఎస్ ఇ మొదటి సంవత్సరం మంగళగిరి వివిఐటీ యూనివర్సిటీ లో చదువుతుంది. గత సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందింది. ఆమె తండ్రి ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయాడు. ప్రస్తుతం తల్లి సంరక్షణలోనే ఉంటుంది. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో వున్న విషయం తెలుసుకున్న పెడన నియోజకవర్గం యాదవ యువత స్పందించి కొలుసు చందు యాదవ్ ఆధ్వర్యంలో 75 వేల రూపాయ లు కలెక్ట్ చేసింది. విద్యార్థి ఇంటికి సంఘం నాయకులు సోమవారం వెళ్లి అసొమ్ము ను విద్యార్థి కి అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మీడియా అసోసియేషన్ కృష్ణాజిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టి కృష్ణ ప్రసాద్ కొలుసు చందు బోయిన నాగరాజు గంగు మోలు శివన్నారాయణ కోరసిక బాలు కొలుసు నిహార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్నేషనల్ యూత్ వరల్డ్ ఛాంపియన్ షిప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు టి జె పి యస్ కళాశాల విద్యార్థిని ఎంపిక



**గుంటూరు, ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల (స్వయం ప్రతిపత్తి ) లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి రోచిష్మతి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ చూపి యూత్ వరల్డ్ ఛాంపియన్ షిప్ కి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్త్రి తెలియచేశారు. ఈరోజు కళాశాల లో క్రీడాకారిణి ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వెయిట్ లిఫ్టింగ్ 77 కిలోల బాలికల విభాగం లో జులై 2026 సంవత్సరం కొలంబియాలో లో జరిగేటువంటి ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొంటుందని చెప్పారు. ఒక వైపు విద్యతో పాటు మరొకవైపు క్రీడా రంగంలో రానిస్తున్న విద్యార్థిని ని కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం అభినందించారు. సెక్రటరీ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడంలో కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని,అవకాశాలను వినియోగించుకుని జీవిత లక్ష్యాలను సాధించుకోవాలని చెప్పారు. ఇంటర్నేషనల్ స్థాయికి చేరుకున్న క్రీడాకారినిని కళాశాల వ్యాయామ అధ్యాపకులు టి వాసుదేవరరావు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియచేశారు.

# చల్లపల్లి పోలీస్ స్టేషన్ లో జరిగిన పేలుడు ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న పోలీసు సిబ్బందిని పరామర్శించిన హోం మంత్రి అనిత

-ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన హోం మంత్రి.







**చల్లపల్లి/అవనిగడ్డ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పోలీసు సిబ్బందిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆమె పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయాలైన పోలీసు సిబ్బందికి ధైర్యం చెప్పిన మంత్రి, వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతులు లేకుండా క్రాకర్స్ విక్రయిస్తున్న దుకాణాల నుంచి సీజ్ చేసిన బాణాసంచా పేలుడు పదార్థాలను కోర్టు ఉత్తర్వులనను-సరించి నిర్వీర్యం చేసేందుకు తరలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పేలుడు సంభవించిందని చెప్పారు. ఈ ఘటనలో ఎస్సై, డి.దుర్గాంజనేయులు , కోర్ట్ కానిస్టేబుల్ అబ్దుల్లా హోం గార్డు నాగరాజు , మరో ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడినట్లు వివరించారు. అబ్దుల్లా అనే కానిస్టేబుల్‌కు 50–60 శాతం గాయాలున్నాయని, మిగతా వారికి ప్రాణాపాయం లేదని మంత్రి తెలిపారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. గాయపడిన పోలీసులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి, వారి కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. అత్యుత్తమ వైద్యం అందిస్తున్న ఎన్ఆర్ఐ హాస్పిటల్ వైద్య బృందానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నడుపూరు లో పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** పెడన మండలం నడుపూరు గ్రామంలో నీటి భద్రత సాగునీటి సంఘాల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. నీటి భద్రతలో రైతులు ప్రజలు భాగస్వామి కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ...ప్రతి వర్షపు నీటి బొట్టును వృధా కాకుండా చెరువుల్లో నింపుకొని పొదుపుగా సాగునీటికి తాగునీటికి ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నీటి భద్రత అంశంలో రైతుల్ని, ప్రజల్ని భాగస్వాములను చేయాలన్నారు. "రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వం-కూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. ఇందుకోసం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని చెరువులను గుర్తించి అందులో పూడిక తీత పనులను చేపట్టాలన్నారు. అంతేకాకుండా రైతులు సాగునీటి సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారికి సంపూర్ణ అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి అర్జా నగేష్ సలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ నల్లమోతు రఘురామ్ బొర్రా కాశీ పోతన స్వామినాయుడు పరసా చిన్నా పరసా నాగరాజు కన్నెపోటి సాయికిరణ్ గంధం గోపాల కృష్ణ కట్టా నాగరాజు ఇరిగేషన్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు

● చలివేంద్రాలను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ








**మైలవరం,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పుల్లూరు, గణపవరం చెక్ పోస్ట్ ల వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఏ ఎం సి చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ,వాహనదారులు, గ్రామస్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఏఎంసి సెక్రెటరీ కె.శ్రీనివాసరావు,జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, మైలవరం టౌన్ ఉపాధ్యక్షులు జి.వి రవితేజ, ఏఎంసి ఉద్యోగులు రవికుమార్,బాలాజీ,రాజేంద్రప్రసాద్ మరియు ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారిచే మెడికల్ క్యాంపు



**గుడివాడ,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో కీర్తి శేషులు డా॥ త్రిపుర్నేనేని లక్ష్మీ పెరుమాళ్ళు వారి భార్య కీర్తిశేషులు ప్రభావతి, కీర్తిశేషులు చలసాని చౌదరి రాయను గార్ల జ్ఞాపకార్థం డా॥ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ హాస్పిటల్ వారి సహకారం తో ప్రభావతి గార్డెన్స్ లో జరిగిన మెడికల్ క్యాంపు లో షుమారు 56 మందికి టెస్టులు చేయటం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డా॥ రమణి రెడ్డి జనరల్ మెడిసిన్ డా॥ శశిధర్ జనరల్ మెడిసిన్ డా॥ అంజాత్ జనరల్ మెడిసిన్. డా॥ పూజిత ఆర్థోపెడిక్ సిద్ధార్థ మెడికల్ కాలేజీ & హాస్పిటల్ స్టాఫ్ మరియు పిఆర్ఓ స్వామి లు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రెసిడెంట్ యలమంచిలి నాగేశ్వరావు, సెక్రటరీ గుళ్ళపల్లి కిరణ్ బాబు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణ మూర్తి, పాస్ట్ ప్రెసిడెంట్స్ బలుసు శంకర రావు, ఏ. మారుతి కుమార్, ఏ.జె. ప్రసాద్. డా॥ సిహెచ్ సూర్యచంద్ర రావు, బి. జ్యోతి శ్వరరావు రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-దివ్యాంగులకు పండ్లు పంపిణీ బిజెపి నాయకులు



**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 6 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కొండపల్లి మున్సిపాలిటీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి సుధీష్ణ కొండపల్లి బిజెపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యతిధిగా మైలవరం నియోజకవర్గ నాయకులు నూతలపాటి బాలకోటేశ్వరరావు (బాల) పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం మానసిక వికాలంగులకు పళ్ళు పంపిణి చేశారు. ఈ సందర్భంగా బాలా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టాక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించి, ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. సవాళ్లను అధిగమించి, శత్రువులకు సైతం దీటైన జవాబు ఇచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి చేస్తూ బిజెపి భారతీయ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188